తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

02 ఆగష్టు 2024

సంపుటి : 02

సంచిక : 58

పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## వయనాడ్‌లో 291కి చేరిన మృతుల సంఖ్య

### మరో 200 మంది గల్లంతయినట్లు వెల్లడి

వయనాడ్,

కేరళలోని వయనాడ్ జిల్లాలో ప్రకృతి సృష్టించిన విలయంలో మృతుల సంఖ్య 291కి చేరింది. మరో 200 మంది అచూకీ గల్లంతైనట్లు అధికారులు తాజాగా అంచనా వేశారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు చెబుతున్నారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత కొండచరియలు విరిగిపడటంతో.. ముండక్కై, చూరాల్‌మల ప్రాంతాలు ఆనవాళ్లు లేకుండాపోయిన సంగతి తెలిసిందే. వందలాది -మిగతా 2 లో

# ఆడబిడ్డలను అడ్డం పెట్టుకుని రాజకీయం



- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్
- సొంత చెల్లెలు జైలులో ఉన్నా ఇక్కడ రాజకీయం
- వారిని నమ్ముకుంటే అంతే సంగతులు...
- సబిత, సునీతలకు సిఎం సుతిమెత్తని హెచ్చరిక
- పరోక్షంగా బిఆర్ఎస్ వీడాలని సూచన

తరంగాలు–హైదరాబాద్,

అక్కలను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ రాజకీయ చేస్తోందని.. సభను స్తంభింప చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిని సొంత అక్కలుగానేభావించానని.. ఓ అక్క తనను నడి బజారులో వదిలేసినా ఏం అనలేదని అన్నారు. మరో అక్క కోసం ఎన్నికల ప్రచారానికి వెళ్లానని.. అప్పటి కేసుల్లో ఇప్పటికీ కోర్టుల చుట్టూ -మిగతా 2 లో



## కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు

- కాంగ్రెస్ సభ్యుల ముఖాల్లో రాక్షసానందం
- నాలుగు గంటలు నిలుచున్నా మైక్ ఇవ్వలేదు
- రాష్ట్రంలో మహిళలకు రోణ లేకుండా పోయింది
- మీడియా సమావేశంలో మండిపడ్డ సబితా ఇంద్రారెడ్డి

తరంగాలు–హైదరాబాద్,

:కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. ఎంతసేపూ కేసీఆర్‌ను తిట్టడం కాదు.. సమర్థ పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు. శాసనసభలో తాను కనిపిస్తేనే.. సీఎం రేవంత్‌రెడ్డికి కంటగింపుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణభవన్‌లో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డితో కలిసి ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మహిళల పట్ల సీఎం ప్రవర్తించిన తీరుపై విమర్శలు గుప్పించారు. సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని 4 గంటలు నిల్చున్నా కూడా మైక్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'మేం ఇప్పటి వరకు ఎంతోమంది సీఎంలను చూశాం. వైఎస్ఆర్, చంద్రబాబు, కేసీఆర్ మహిళలకు సభలో ఎంతో గౌరవం -మిగతా 2 లో



## ఎవరి భిక్ష వల్లనో మంత్రి పదవి రాలేదు

- ఆనాడు నీవు టిఆర్ఎస్‌లోనే ఉన్నావ్
- సిఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీష్ కౌంటర్

2



## కొత్త రేషన్ కార్డుల జారీకి విధివిధానాలు

- విడివిడిగా రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులు
- ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ
- ఎమ్మెల్సీలుగా కోదండరామ్,అమిర్‌ఖాన్ల పేర్లు సిఫార్సు
- జీహెచ్ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీ
- ధరణి పేరును భూమాతగా మారుస్తూ కేబినెట్ నిర్ణయం
- నిఖత్ జరీన్, సిరాజ్‌కు ఒక్కొక్కరికీ 600 గజాల జాగా..ఉద్యోగాలు
- జంటజలాశయాలకు మల్లన్న సాగర్ నుంచి నీటి తరలింపు
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు

తరంగాలు–హైదరాబాద్,

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కొత్త రేషన్ కార్డుల జారీ విధివిధానాల రూపకల్పనకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు విడిగా ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీలో ఔటర్ -మిగతా 2 లో

# ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు సుప్రీం ఆమోదం



- ఉపకులాల వర్గీరణను సమర్థించిన ధర్మాసనం
- రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉందని వెల్లడి
- ఏడుగురు సభ్యుల సిజెఐ ధర్మాసనం సంచలన తీర్పు

తరంగాలు–న్యూఢిల్లీ,

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు చారిత్రక తీర్పును వెల్లడించింది. ఎస్సీల ఉపవర్గీకరణకు రాష్ట్రాలకే అధికారం ఉందని, వారికే అవకాశం ఇవ్వాలని సర్వోన్నత న్యాయస్థానం తన తీర్పులో చెప్పింది. ఎస్సీ వర్గీకరణ చెల్లుబాటుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంకోర్టులో 3 రోజుల పాటు విచారణ జరిగింది. వర్గీకరణ సమర్థనీయమేనని నాడు కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. సుదీర్ఘ వాదనల తర్వాత ఫిబ్రవరి 8న తీర్పును రిజర్వు చేసిన సుప్రీంకోర్టు.. తాజాగా నిర్ణయాన్ని వెల్లడించింది.. -మిగతా 2 లో

## ఈ నెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం-పచ్చదనం



### కలెక్టర్లకు దిశానిర్దేశం చేసిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించాలని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. ఈ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరించా లన్నారు. స్వచ్ఛదనం ? పచ్చదనం కార్యక్రమ నిర్వహణ పై గురువారం అన్ని జిల్లా కలెక్టర్లతో సీఎస్ సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. స్వచ్ఛదనం ? -మిగతా 2 లో

## మహిళలను అవమానించిన సిఎం రేవంత్

### డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క క్షమాపణలు చెప్పాలని కెటిఆర్ డిమాండ్



హైదరాబాద్,

తెలంగాణ శాసనసభలో మహిళా నేతల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యలు గాను వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటనను విడుదల చేశారు. నిండు శాసనసభలో సీఎం, డిప్యూటీ సీఎంలు మహిళల పట్ల అత్యంత అవమానకరంగా ప్రవర్తించారని... వారి ప్రవర్తన తనను ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. వెంటనే మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డికి -మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# ఆడబిడ్డలను అడ్డం పెట్టుకుని రాజకీయం

(మొదటి తరువాయి)

తిరుగుతున్నట్లు చెప్పారు. ప్రచారానికి వచ్చిన తమ్ముడిపై కేసులు ఎత్తేయాలని ఎప్పుడైనా చెప్పారా.? అంటూ సీఎం ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మొద్దని ఆ అక్కలకు చెబుతున్నట్లు పేర్కొన్నారు. 'పార్టీని వదిలి వెళ్లిన వారిలో ఒకరు మహిళా కమిషన్ ఛైర్మన్ పదవి తెచ్చుకున్నారు. అయితే ఇప్పుడు ఇద్దరు ఎమ్మెల్యేలు అయ్యారు. నన్ను నమ్ముకున్న ఇద్దరు అక్కలు మంత్రులై ముందు వరుసలో ఉన్నారు. ఇక ఆ తమ్ముడిని నమ్ముకున్న అక్కల పరిస్థితి ఎలా ఉందో అంతా చూస్తున్నారు. మీరు నమ్ముకున్న వ్యక్తి సొంత చెల్లెలే తీహాడ్ జైలులో ఉన్నారు.' అంటూ సీఎం వ్యాఖ్యానించారు. తన కుటుంబ సభ్యురాలు, ఆదివాసీ బిడ్డ సీతక్కను ఎంతో అవమానకరంగా మాట్లాడారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెను అవమానించేలా సోషల్ మీడియాలో మీమ్స్ పెట్టారని.. ఇదేనా మీ నీతి అంటూ ప్రశ్నించారు. తాను మహిళలను గౌరవిస్తానని.. నన్ను నమ్ముకున్న అక్కలు మంత్రులయ్యారని అన్నారు. దళితుడైన స్పీకర్ ముందు కింద కూర్చోవడం ఇష్టం లేకే కేసీఆర్ సభకు రాలేదని ధ్వజమెత్తారు. దళితుడిని అధ్యక్షా అనే పరిస్థితి కాంగ్రెస్ తీసుకొచ్చిందని అన్నారు. 'బీఆర్ఎస్ దళిత వ్యక్తిని సీఎంను చేస్తానని మోసం చేసింది. దళితునికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చినట్లే ఇచ్చి చెప్పి బర్తరఫ్ చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ.. ఏఐసీసీ అధ్యక్షునిగా ఖర్గేను నియమించారు. గడ్డం ప్రసాద్‌ను స్పీకర్‌ను చేశారు.' అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. మంత్రి సీతక్కపై సోషల్ మీడియాలో అవమానించిన తీరు చూస్తే చెప్పుతో కొడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసి బిడ్డను అవమానిస్తే ఊరుకుందామా అని ప్రశ్నించారు. సునీతా, సబితా ఇంద్రారెడ్డి కోసం నేను కొట్లాడిన అని తెలిపారు. నన్ను నమ్ముకున్న అక్కలు ఇవాళ మంత్రులుగా ఉన్నారని తెలిపారు. సీతక్కను కుటుంబసభ్యురాలిగా చూసుకుంటానని.. ఈ తమ్ముడిని నమ్ముకున్న అక్కలు మంత్రులు అయ్యారని అన్నారు. దిక్కుమాలిన తమ్ముడిని నమ్ముకున్న మీరు ఏమయ్యారని సునీతా, సబితా ఇంద్రారెడ్డికి హితవు పలికారు.

# కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు

(మొదటి తరువాయి)

ఇచ్చేవారు. మహిళలకు అవకాశం ఇవ్వాలని చెప్పేవారు. సభలో 9 మంది మహిళా సభ్యులున్నా.. మాట్లాడే అవకాశమే రావట్లేదు. ఎస్సీ వర్గీకరణపై మాట్లాడుదామనుకుంటే మైకు ఇవ్వలేదు. పార్టీ మారటం పెద్ద నేరమైతే.. ఇప్పుడు కాంగ్రెస్‌లోకి భారాస ఎమ్మెల్యేలు రాలేదా? రాహుల్ గాంధీ మిమ్మల్ని నమ్మితే మీరు ఆయన బతుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ చేస్తారా? నా వల్లే సీఎల్పీ పదవి పోయిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు ఎస్సీ నేతకు సీఎం పదవి ఇవ్వాలని ఆయన ఎందుకు అడగలేదు? సభలో లేని ఎమ్మెల్సీ కవిత గురించి ఎందుకు ప్రస్తావించాలి? ఆడబిడ్డ అయితే.. శత్రువు కుమార్తె అయినా జాలి చూపే సమాజం మనది. మమ్మల్ని అవమానించిన తీరును రాష్ట్రమంతా గమనించింది. రాష్ట్రంలో, హైదరాబాద్‌లో మహిళలకు భద్రత కరువైందని సబిత అన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మేం ముగ్గురం మహిళా ఎమ్మెల్యేలం సభలో నిల్చొని ఉంటే.. అయ్యో పాపం అనాల్సింది పోయి.. కాంగ్రెస్ సభ్యుల ముఖాల్లో రాక్షసానందం కనిపించిందని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఎనిమిది నెలలు అవుతోంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్యం, ప్రజాపాలన, ఇందిరమ్మ పాలన, సోనియా నాయకత్వం అని ఊదరగొడుతున్నారు. ఎన్నికలకు ముందు ప్రజా పాలన అంటే ఎలా ఉంటుందో మార్పు తీసుకొస్తారన్న నమ్మకంతో ఆడబిడ్డలందరూ కాంగ్రెస్‌కు ఓటేశారు. గ్యాస్ సబ్సిడీ, మహిళలకు నెలకు రూ. 2500 వంటి హామీలకు ఆడబిడ్డలు ఆకర్షితులై గెలిపించారు. కానీ రాష్ట్రంలో ఏం జరుగుతుంది.. రోజు ఉదయం లేస్తే ఏ టీవీలో ఏం వార్త కనిపిస్తుందో, ఏ పేపర్‌లో ఏ వార్త చదవాల్సి వస్తుందో అని అమ్మాయిల తల్లిదండ్రులు వణికిపోతున్నారు. మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలపై మొన్న అసెంబ్లీలో మాట్లాడిన 48 గంటల్లోపే హైదరాబాద్ నగరంలో ఐదుగురిపై అత్యాచారం జరిగింది. కానీ ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు. కనీసం ప్రభుత్వం నుంచి స్పందన లేదు అని సబితా ఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు.

# కొత్త రేషన్ కార్డుల జారీకి విధివిధానాలు

(మొదటి తరువాయి)

గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రులు సీతక్క,శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్‌ఖాన్‌ల పేర్లను మరోమారు రెకమండ్ చచేస్తూ గవర్నర్‌కు తీర్మానం పంపాలని కేబినేట్ నిర్ణయించింది. అసెంబ్లీలోని కమిటీ హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. దాదాపు రెండు గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ధరణి పేరును భూమాతగా మారుస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సమావేశం ముగిసిన తర్వాత మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. గౌరవెల్లి ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తి చేయడానికి రూ.437 కోట్లు విడుదలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అసెంబ్లీలో శుక్రవారం జాబ్ క్యాలెండర్ ప్రకటించ బోతున్నట్లు వెల్లడించారు. ఎన్నికల మేనిఫెస్టోలని అంశాలను తప్పక నెరవేరుస్తాం అన్నారు. క్రీడాకారులు ఈషాసింగ్, నిఖత్ జరీన్, సిరాజ్‌కు ఒక్కొక్కరికీ 600 గజాల చొప్పున హైదరాబాద్‌లో ఇంటి స్థలం, నిఖత్ జరీన్, సిరాజ్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. విధుల్లో చనిపోయిన రాజీవ్ రతన్ కుమారుడికి మున్సిపల్ కమిషనర్ ఉద్యోగం, మరో అధికారి మురళి కుమారుడికి గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఇద్దరు ఎమ్మెల్సీల నియామకంపై గవర్నర్‌కు మళ్లీ ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించాం. కోదండరాంరెడ్డి, అమీర్ ఖాన్ పేర్లను మరోసారి గవర్నర్‌కు పంపిస్తాం. నిజాం చక్కెర పరిశ్రమ పునరుద్ధరణకు, హైదరాబాద్‌లో మూసీ సుందరీకరణకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాలను హైదరాబాద్ జంట జలాశయాలకు తరలిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. కొత్త రేషన్ కార్డుల జారీకి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాల రూపకల్పనకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన రేషన్ కార్డుల జారీ విధివిధానాల సబ్ కమిటీ ఏర్పాటు కానుంది. రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు విడివిడిగా ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.జీహెచ్ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ కమిటీలో సభ్యులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క వ్యవహరించనున్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది నిర్దిష్టమైన కాల వ్యవధిలో ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు జాబ్ క్యాలెండర్‌ను కేబినేట్ ఆమోదించింది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ నెల 2వ తేదీన అసెంబ్లీ వేదికగా జాబ్ క్యాలెండర్ ప్రకటించబోతున్నట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. కేరళలో వయనాడ్‌లో భారీ వర్షాలతో పాటు కొండచరియలు విరిగిపడి చాలా మంది చనిపోయారు. కేరళలో జరిగిన విషాదంపై తెలంగాణ కేబినేట్ సంతాప తీర్మానం ఆమోదించింది. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేసింది. ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయక చర్యలను అందించేందుకు ముందుకు వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. రేషన్ కార్డుల జారీతో పాటు రాష్ట్ర ప్రజలందరి హెల్త్ ప్రొఫైల్‌తో హెల్త్ కార్డులను జారీ చేయాలని కేబినేట్ చర్చించింది.

## ఈ నెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం-పచ్చదనం

(మొదటి తరువాయి)

పచ్చదనం కార్యక్రమం ద్వారా ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడమే కాకుండా అవి మనుగడ సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ప్లలె ప్రకృతి వనాలు, అర్బన్ ఫారెస్ట్ పార్కులతో పాటు ఇతర వనాల నిర్వహణ సరిగా ఉండేలా చూడాలన్నారు. గతంలో నాటిన మొక్కలలో ఏవైనా ఎండిపోయి ఉంటే వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటాలన్నారు. దోమల నివారణ, అంటువ్యాధులు అరికట్టే చర్యలు, ఇంకుడు గుంతల నిర్వహణ, కొత్త ఇంకుడు గుంతల ఏర్పాట్లపై అధికారులు శ్రద్ధ వహించాలన్నారు. ఇంకుడు గుంతల అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఐదు రోజులు నిర్వహించే ఈ కార్యక్రమంలో రోజుకో ప్రత్యేకత ఉండేలా ప్రణాళిక రూపొందించి వాటి వివరాలను ఇప్పటికే కలెక్టర్లకు పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ నెల 5న ప్రజల భాగస్వామ్యంతో ర్యాలీలు నిర్వహించడం, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించడం వంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అధికారులు ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం మంచి అవకాశమని మన రాష్ట్రంలో చాలా మంది కలెక్టర్లు యువకులే ఉన్నారని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సీఎస్ సూచించారు. ప్రతి గ్రామంలో చురుకుగా ఉన్న యువజనల సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, రాజకీయ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలన్నారు.

## మహిళలను అవమానించిన సిఎం రేవంత్

(మొదటి తరువాయి)

సీఎం, డిప్యూటీ సీఎంలు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి ఇద్దరూ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కూడా అని చెప్పుకొచ్చారు. ఎంతో హుందాగా, ప్రజలకు సేవ చేసే గుణం వారిదన్నారు. అలాంటి మహిళ నేతలను ఇంత చులకనగా మాట్లాడటం సిగ్గు చేటని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ఈ వ్యాఖ్యలు వారిద్దరిపై మాత్రమే కాదు మొత్తం మహిళలపై వారికున్న చులకన భావాన్ని తెలియజేస్తోందన్నారు. కచ్చితంగా మహిళలంతా కాంగ్రెస్ నేతల వ్యవహార శైలిని గమనిస్తున్నారని.. వారికి సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయమని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు మహిళ సభ్యులపై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు కేటీఆర్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.. బుధవారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో పెను దుమారాన్ని రేపిన విషయం తెలిసిందే. నిన్న ఉదయం ద్రవ్యవినిమయ బిల్లును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టగా.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చర్చను మొదలు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలంటూ కేటీఆర్ డిమాండ్ చేస్తుండగా.. మధ్యలో రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని మాట్లాడారు. 'ప్రతిపక్ష సభ్యులు కలిసివస్తారనుకున్నాం. కానీ, ప్రతిపక్ష నేత సభకు రారు. కేటీఆర్‌కు సూచన చేస్తున్నా. వెనుక ఉన్న అక్కలు ఇక్కడ ముంచి అక్కడ తేలారు. వాళ్లను నమ్ముకుంటే జూబ్లీ బస్టాండులో కూర్చోవాల్సిందే' అని రేవంత్ వ్యాఖ్యానించారు.

## వయనాడ్‌లో 291కి చేరిన మృతుల సంఖ్య

(మొదటి తరువాయి)

గృహాలు నేలమట్టమయ్యాయి.ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బురద తొలగిస్తున్నకొద్దీ శవాలు బయపడుతున్నాయని సహాయక బృందాలు చెబుతున్నాయి. గత మూడు రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల తాళ్ల సాయంతో తాత్కాలిక వంతెనలను నిర్మించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. కేరళలోని చాలా పర్వతాల వాలు 20 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటుంది. దీనివల్లే ప్రమాదతీవ్రత అధికంగా ఉన్నట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు. విరిగిపడిన కొండచరియల శిథిలాలు నదిలో 8కి.మీ మేర కొట్టుకెళ్లినట్లు తెలిపారు.

## ఎవరి భిక్ష వల్లనో మంత్రి పదవి రాలేదు

**-ఆనాడు నీవు టిఆర్ఎస్‌లోనే ఉన్నావ్**

**-సిఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీష్ కౌంటర్**

హైదరాబాద్,

అసెంబ్లీ సమావేశాలు ఈరోజు కూడా వాడివేడిగా జరిగాయి. సభలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే అప్పట్లో వైఎస్ వల్ల హరీశ్‌రావు మంత్రి అయ్యారని సీఎం గుర్తుచేశారు. ఈ విషయంపై హరీశ్‌రావు కౌంటర్ ఎటాక్ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అనాడు నాకు మంత్రి పదవి ఎవరి భిక్ష వల్లనో రాలేదు. శ్రీమతి సోనియా గాంధీ గారి కోరిక మేరకు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేరాము తప్ప పదవుల కోసం కాదు. నాకు మంత్రి పదవి వచ్చినపుడు టీఆర్ఎస్‌లోనే ఉన్నావ్.. ఆ ఊరేగింపులోనూ ఉన్నావు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ మంత్రి పదవికి రాజీనామా చేసినప్పుడు కూడా నా వెనకే ఉన్నావ్, నిక్కి నిక్కి చూశావ్. ఇదంతా నీ కళ్ల ముందు జరిగిందే. కానీ ఇవేమి తెలియనట్లు చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నావు. పదవులు, విలువల గురించి మాట్లాడే హక్కు నీకెక్కడిది రేవంత్ రెడ్డి. తెలంగాణ ఉద్యమంలో పదవులను గడ్డి పోచలుగా త్యజించిన చరిత్ర మాది. పూటకో పార్టీ మారిన రాజకీయ చరిత్ర నీది. పదవుల కోసం పెదవులు మూసుకున్న చరిత్ర నీది. ముఖ్యమంత్రి అయినప్పటికీ హుందాగా ప్రవర్తించడం లేదు. చీఫ్ మినిస్టర్‌గా కాకుండా, చిల్లరగా మాట్లాడే చీప్ మినిస్టర్ గా వ్యవహరిస్తున్నావు' అని హరీష్‌రావు సెటైర్లు గుప్పించారు. తెలంగాణ రాజకీయాలు రోజుకో పరిణామం హీటెక్కిపోతున్నాయి. అసెంబ్లీ సమావేశాలు మొదలుకుని.. గురువారం వరకూ ఎలా జరుగుతున్నాయో గమనిస్తున్నాం. ఒకరోజు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు.. మరో రోజు మాజీ మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు ఇలా ఒక్కొక్కరిపై సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రులు, ఎమ్మెల్యేలు ఓ రేంజిలో విరుచుకుపడ్డారు.

## ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు సుప్రీం ఆమోదం

(మొదటి తరువాయి)

విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో తీర్పును వెల్లడించింది.. దీనివల్ల ఎస్సీ ఎస్టీలోని వెనుకబడిన ఉప కులాలకు లబ్ధి చేకూరుతుందని అభిప్రాయపడింది. వర్గీకరణతో సమానత్వానికి భంగం వాటిల్లదని.. జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. వర్గీకరణతో ఆర్టికల్ 14లోని సమానత్వ హక్కుకు భంగం వాటిల్లదు.. వర్గీకరణ అనేది ఆర్టికల్ 341/2కి ఉల్లంఘన కాదు .. ఆర్టికల్ 15, 16లో వర్గీకరణ వ్యతిరేకించే అంశాలూ లేవని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల్లో క్రిమిలేయర్‌ను గుర్తించడానికి రాష్ట్రాలు.. ఒక నిర్దిష్టమైన విధానాలు తీసుకురావాలని.. జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. కాగా..వర్గీకరణపై 2 దశాబ్దాల క్రితం ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పక్కకుపెట్టింది. ఈ క్రమంలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉపవర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. ఈమేరకు 2004లో ఐదుగురు సభ్యులు ఇచ్చిన తీర్పును తాజాగా విస్తృత ధర్మాసనం పక్కనబెట్టింది. 6:1 మెజారిటీతో సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తుది తీర్పు వెలువరించింది. తాజా తీర్పును అనుసరించి ప్రభుత్వాలు దీనిపై తదుపరి మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సూచించింది. వ్యవస్థాగతంగా ఎదుర్కొంటున్న వివక్ష కారణంగా ఎస్సీ,ఎస్టీ వర్గాల వారు పైకి రాలేక పోతున్నారు. ఒక కులంలో ఉపవర్గాలు చేసేందుకు రాజ్యాంగంలోని 14వ అధికరణ అనుమతి కల్పిస్తుంది. అందుకే 2004 నాటి ఈవీ చిన్నయ్య తీర్పును మేం వ్యతిరేకిస్తున్నాం. రాష్ట్రాలు ఉపవర్గీకరణ చేసుకునేందుకు అనుమతి కల్పిస్తున్నాం' అని సీజేఐ ధర్మాసనం స్పష్టంచేసింది. అణగారిన వర్గాల వారికి మరిన్ని ప్రయోజనాలు కల్పించేందుకు రిజర్వ్‌డ్ కేటగిరీలో రాష్ట్రాలు ఉప వర్గీకరణ చేసుకోవచ్చని కోర్టు వెల్లడించింది. ధర్మాసనంలో దీనికి అనుకూలంగా ఆరుగురు న్యాయమూర్తులు తీర్పు చెప్పగా.. జస్టిస్ బేలా ఎం.త్రివేది మాత్రం ఉప వర్గీకరణ సాధ్యం కాదంటూ వ్యతిరేకించారు.ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ కోటా రిజర్వేషన్లలో 50శాతాన్ని వాల్మీకి, మజహబీ సిక్కు సామాజికవర్గాలకు తొలి ప్రాధాన్యంగా ప్రత్యేకిస్తూ 2006లో పంజాబ్ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. అయితే, ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చెల్లదంటూ పంజాబ్, హరియాణా హైకోర్టు 2010లో తీర్పు వెలువరించింది. ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 2004లో వెలువరించిన తీర్పును ఉల్లంఘించేలా పంజాబ్ చట్టం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. షెడ్యూల్డ్ కులాల జాబితాలోకి ఏదైనా సామాజిక వర్గాన్ని చేర్చాలన్నా, తొలగించాలన్నా పార్లమెంటుకు మాత్రమే అధికారం ఉంటుందని, రాష్ట్రాల శాసనసభలకు కాదని ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు 2004లో తీర్పు చెప్పింది. దాన్నే పంజాబ్, హరియాణా తమ ఉత్తర్వులో హైకోర్టు ప్రస్తావించింది. దీంతో, హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పంజాబ్ ప్రభుత్వం అప్పట్లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అనంతరం దీనిపై మరో 22 పిటిషన్లు దాఖలయ్యాయి. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కూడా ఇందులో వ్యాజ్యదారుగా ఉన్నారు.

# అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ





### -జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని.. బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీసమావేశంలో అట్రాసిటీ కేసుల పెండింగ్, పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ అంశాలపై చర్చించి కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.సమావేశంలో భాగంగా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, గత సమావేశంలో చర్చించి తీసుకొన్న చర్యల గురించి వివరిస్తూ 51 కేసు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అన్నారు.ప్రతీ నెల తప్పనిసరిగా గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించే సమావేశానికి తహసీల్దార్, ఎస్హెచ్ఓలు సంబంధిత శాఖల అధికారులు హాజరవ్వాలని కలెక్టర్ అన్నారు. ఎస్సి ఎస్టీ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో అందిస్తున్న మెనూ ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.చెన్నారావుపేట, నర్సంపేట, దుగ్గొండి మండలాలలో గుడుంబా విరివిగా లభ్యం అవుతుందని, అరికట్టుటకు ఎక్సైజ్ అధికారులు శ్రద్ధ పెట్టాలని అన్నారు. ప్రభుత్వ వసతి గృహాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని నిబంధనలను ఆచరించని అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకుని సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు.డీసీపీ రవీందర్ మాట్లాడుతూఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు.ఈ సమీక్ష లో జడ్పీ సీఈవో రాం రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషాదయల్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య , డిడబ్ల్యుఓ హైమవతి, ఏసీపీ లు సురేష్, కిరణ్ ఎస్ హెచ్ వో లు శివ కుమార్ , క్రాంతి కుమార్,తిరుపతి, సూర్య ప్రకాశ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆనంద్,విజిలెన్సు, మానిటరింగ్ కమిటీ సభ్యులు చిన్న స్వామి, యాదగిరి, మహేందర్, విజయకుమార్, సాంబన్న తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాల వారోత్సవాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

శిశువుకు తల్లిపాలే రక్ష అని, తల్లి పాల వారోత్సవాల గురించి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల గోడ ప్రతులను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం తల్లిపాల వారోత్సవాలలోని ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా జిల్లాలో నిర్వహించాలని సూచించారు. మండల స్థాయిలో వైద్యశాఖ అధికారులు, ఐసీడీఎస్, మహిళ సంఘాల ద్వారా సంయుక్తంగా సమావేశం నిర్వహించి తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాల ప్రణాళిక రూపొందించుకోని గ్రామాల వారిగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, డీఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, ఆర్డీఓ కృష్ణవేణి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిన పెను ప్రమాదం

### - హైవే మీద బోల్తా పడ్డ దానిమ్మ పండ్ల లారీ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

కలకత్తా నుంచి మహారాష్ట్ర దానిమ్మ పళ్ళ లోడ్ తో వెళ్తన్న లారీ ఖమ్మం కొనిజర్ల మధ్యలోఅదుపు తప్పి పడిపోయింది. లారీ లోని ఉన్న దానిమ్మ పండ్లు రోడ్డు పాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం కలకత్తా నుంచి మహారాష్ట్ర దానిమ్మ పళ్ళ లోడ్ తో వెళ్తున్న లారీ కొనిజర్ల హైవే మీద అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ క్రమంలో లక్షల రూపాయల విలువైన దానిమ్మ పండ్లు రోడ్డుపాలయ్యాయి. దీని మూలంగా ట్రాఫిక్ అంతరాయం కలగడంతో పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఏది ఏమైనాప్పటికీ ప్రధాన రహదారి మీద లారీ ప్రమాదం చోటు చేసుకోవడంతో పెను ప్రమాదమే తప్పిందని పలువురు సంతోషపడుతున్నారు.

## ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ పై సుప్రీం తీర్పు చారిత్రాత్మకం

### -బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో సంబురాలు



**తరంగాలు/తొర్రూర్..**

ఎస్టీ ఉప వర్గీకరణ కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఈరోజు సుప్రీం కోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు ను స్వాగతిస్తూ బీజేపీ ఎస్సీ మోర్చా ఆద్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద మిఠాయిలు పంచిపెట్టి సంబురాలు చేయడం జరిగింది.అనంతరం ఎస్సీ వర్గీకరణకు ప్రత్యేక చొరవ చూపి సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీ మరియు ఎస్సీ వర్గీకరణ కోసం గత ముప్పై ఏళ్ళుగా ఉద్యమిస్తున్న పోరాట యోధుడు మందక్రృష్ణ మాదిగ గార్ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య మాట్లాడుతూ గత ముప్పై ఏళు ళ్ళగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ఈరోజు సుప్రీం కోర్టు ధర్మాసనం చారిత్రాత్మక తీర్పునిచ్చింది అని తెలిపారు.ఈతీర్పు కారణంగా ఎస్సీ ఎస్టీ వర్గాలకు మేలు జరుగుతుందని తెలిపారు.ఎస్సీఉప వర్గీకరణ కోసం గత ముప్పై ఏళ్ళుగా అలుపెరుగని పోరాటం చేసిన యోధులు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని,భావి తరాల భవిష్యత్తు కోసం వారు చేసిన పోరాటం అద్వితీయమైనదని, ప్రధాని నరేంద్ర మోడీ గారు స్వయంగా హైదరాబాద్ కు వచ్చి ఎస్సీ వర్గీకరణకు మద్దతు పలికి, వర్గీకరణ కోసం గత ముప్పై ఏళ్ళుగా ఉద్యమిస్తున్న మందక్రృష్ణ మాదిగ గారితో భారీ బహిరంగ సభ లో పాల్గొని వర్గీకరణ కోసం క్రృషి చేస్తానని,ఎన్ని అడ్డంకులు సృష్టించినా వర్గీకరణ ఆగదు అని, వర్గీకరణకు బీజేపీ కట్టుబడి ఉందని ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక చొరవ చూపి వర్గీకరణ కల సాకారం కావడం లో కీలక భూమిక పోషించారు అని తెలిపారు.మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి వర్యులు కిషన్ రెడ్డి గారలు కూడా వర్గీకరణ కోసం క్రృషి చేశారు అని వారికి ఎస్సీ ఎస్టీ వర్గాల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సుప్రీం కోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు ను అనుసరించి పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన వారికి నియామకాలు చేపట్టాలని కోరారు.ఈకార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు పల్లె కుమార్,పైండ్ల రాజేష్, గట్టు రాంబాబు, గట్ల భరత్, కాగు నవీన్, గంధం రాజు,చెన్నోజు విజయ్ కుమార్, నడిగడ్డ సందీప్,శీలం శ్రీనాథ్,నర్కుటి ఛలపతి రాజ్, భూక్యా నాగేష్ నాయక్,వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము

### -అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఎస్ఐలు వద్దేపల్లి రిజిస్ట్రేషన్ ఆఫీసు సిబ్బందికి



**తరంగలు/హన్మకొండ/క్రైమ్**



వద్దేపల్లి రిజిస్ట్రేషన్ సిబ్బందికి ట్రాఫిక్ పట్ల అవగాహన కలిగించిన ట్రాఫిక్ ఎస్ఐలు రావెళ్ల రామారావు సూర్యనారాయణ వద్దేపల్లిలోని రిజిస్ట్రేషన్ ఆఫీస్ వద్ద నిత్యం రద్దీగా ఉంటుందని దాంతోపాటు వారి పార్కింగ్ ప్లేస్ లో వాహనాలు పెట్టుకోకుండా రోడ్లమీద వాహనాలు నిలిపి పాదాచార్లకు కాలనీ వాసులకు ఇబ్బంది కలిగిస్తున్నారని బుధవారం ఉదయం 11 గంటలకు ట్రాఫిక్ ఎస్ఐలు రావేల రామారావు మరియు సూర్యనారాయణ రిజిస్ట్రేషన్ ఆఫీస్ సిబ్బందికి ట్రాఫిక్ రూల్స్ పట్ల అవగాహన కలిగించారు ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ ఆర్సి తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలని నెంబర్ ప్లేట్ లేని వాహనాలతో ప్రయాణం చేయరాదని రిజిస్ట్రేషన్ ఆఫీస్ మెయిన్ రోడ్డు మీద వాహనాలు నిలపరాదని మందు తాగి వాహనాలు నడపరాదని సెల్ఫోన్ డ్రైవింగ్ ట్రిబుల్ రైడింగ్ చేసి ప్రమాదాల బారిన పడవద్దని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా అడ్డుకునేదేవరు

### -పట్టించుకోని అధికారులు సామాన్యులకు తప్పని తిప్పలు



**తరంగాలు/తొర్రూర్**

తొర్రూరు పట్టణ కేంద్రంలో అక్రమ ఇసుక రవాణా దందా మూడు పువ్వులు ఆరు కాయలు అందచందంగా నడుస్తున్నది. పోలేపల్లి, కంట్యాయపలేం,తొర్రూరు, నెల్లికుదురు మండలం, దంతాలపల్లి మండలం, నర్సింహుల పేట మండలం, నుండి కొంతకాలంగా అక్రమ ఇసుక రవాణా యదేచ్ఛగా కొనసాగుతున్నది. అకేరు వాగులో నుండి లోడ్ చేసుకుని పట్టా పగలు మిట్ట మధ్యాహ్నం ఒక్కో ట్రిప్పుకు 6000 నుండి 7000 వరకు తీసుకుంటూ ఇటు రెవెన్యూ అధికారులకు మరియు ఆయా శాఖల అధికారులకు చేతివాటం అందిస్తూ ఇష్టారాజ్యంగా ఇసుక రవాణా చేస్తున్నారు అని ఆరోపణలు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో ప్రభుత్వానికి లక్షల రూపాయల్లో గండిపడుతున్న కూడా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. సామాన్యులు ప్రభుత్వానికి చలన కట్టిన కూడా దొరకని ఇసుక... అక్రమ దారులకు మాత్రం సులభంగా లభించడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తమ్మవుతున్నాయి. బహిరంగంగానే అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక దందాను అరికట్టాల్సిన సంబంధిత శాఖల అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావడంలేదని, గ్రామాల్లో ప్రకృతి విధ్వంసం సృష్టిస్తున్న అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరించడం వెనుక ఆంతర్యం ఉందని ప్రశ్నిస్తున్నారు. ఇసుక వ్యాపారులు అడ్డుఅదుపు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తూ కాసులు గుమ్మరిచ్చుకుంటూ ప్రకృతి సంపదన కొల్లగొడుతున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇసుక అక్రమ రవాణా పై విచారణ చేపట్టడానికి వచ్చిన అధికారులు మాత్రం చుట్టపు చూపుగా వచ్చి వెళ్లిపోవడం జరుగుతుందని ఇప్పటికైనా అధికార యంత్రాంగం వీటిపై దృష్టి సారించి అక్రమార్కులపై కఠినంగా వ్యవహరించాలని పలువురు రైతులు గ్రామస్తులు కోరుతున్నారు.

## పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి ఆశయ మార్గంలో ముందుకు సాగుదాం

**-సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు కాచం కృష్ణమూర్తి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. గురువారంమండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం వద్ద కాచం కృష్ణమూర్తి 18 వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి రాచరిక పాలనకు వ్యతిరేకంగా దొరలు, దోపిడీదారుల దౌర్జన్యాలను ఎదిరించి సాయుధులైన ప్రజలను సమరయోధులుగా మార్చేందుకు ప్రజల్లో నిత్యం చైతన్యాన్ని నింపిదొరలు,దోపిడీదారుల,రజాకారుల కోటలపై మెరుపు దాడులు నిర్వహించి ప్రజలకు వెట్టి చాకిరి,దోపిడీ పీడనల నుండి విముక్తి చేసిన గొప్ప పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి అన్నారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైన వెనక్కు తగ్గకుండా తను ఎంచుకున్న మార్గం ద్వారా ఎర్రజెండా నాయకత్వంలో ప్రజలను నడిపించిన మహోన్నతమైన నాయకుడని జీవితాంతం సాదాసీదాగా జీవించి ప్రజల కోసమే బ్రతికిన ఆ నాయకుని యొక్క స్ఫూర్తిని ఆదర్శాన్ని ముందుకు తీసుకుపోయే విధంగా పనిచేయడమే ఆయనకు మనమిచ్చే ఘననివాళని అన్నారు ఆయన ఆశయ మార్గంలో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి,మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, నాయకులు కొండూరు సత్తయ్య,వేముల లక్ష్మయ్య, ఉంద్రాటి పాపయ్య,నరసింహ తదితరులు పాల్గొన్నారు


## మానవత్వం చాటుకున్న మహబూబాబాద్ పోలీసులు



**తరంగాలు /మహబూబాద్..**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ ఆదేశాలమేరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ముడుకొట్లు సెంటర్, ఎఫ్.ఆర్.ఓ సెంటర్ ఏరియా హాస్పిటల్, జగన్ కాలనీ, బస్సు స్టాండ్ ప్రాంతాలలో వర్షాల వల్ల గుంతలు ఏర్పడిన రోడ్డు మరమ్మతులు చేపించిన టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు నియోజకవర్గంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో గురువారం రోజు ఉదయం పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. 1.యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లికి చెందిన మోతె రాములు అనారోగ్యంతో మృతిచెందగా అతడి మృతదేహానికి నివాళు లర్పించారు. 2.ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో బీమా గాని జంగమ్మ గుండెపోటుతో మరణించగా మృతదేహానికి నివాళులర్పించారు. 3.అదే గ్రామానికి చెందిన సాయి మల్లయ్య అనారోగ్యంతో ఉండగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. 4.అదే గ్రామానికి చెందిన చింతకాయల యాదగిరి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. 5.మోటకొండూరు మండల కేంద్రంలో రేగు అశోక్ తండ్రి మృతిచెందగా దశదిన కర్మలో పాల్గొని కుటుంబాన్ని పరామర్శించారు. 6.మోటకొండూరు మండలం చాడ గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికుడు ఆడేపు కిష్టయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబన్నీ పరామర్శించారు. 7.మోటకొండూరు మండలం కందిరేణి గూడెం గ్రామంలో బాలగాని యాదయ్య గౌడ్ మృతిచెందగా అతడి మృతదేహనీకి పూలమాల వేసి నివాళులర్పించారు.

# ఇన్నర్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపుకు వేగవంతంగా చర్యలు చేపట్టాలి






**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

ఇన్నర్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపుకు వేగవంతంగా చర్యలు చేపట్టాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఈనగాల వెంకట్రామి రెడ్డి, వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణిలతో కలిసి ఇన్నర్ రింగ్ రోడ్ కొరకు భూములు తీసుకొన్న రైతులకు పరిహారం చెల్లింపు, క్రీడానగరం ఏర్పాటుకు భూగుర్తింపు పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నర్ రింగ్ రోడ్డు కు భూములు ఇచ్చిన తిమ్మాపూర్, ఖిలా వరంగల్ గొర్రెకుంట ఏనుమాముల రైతులకు త్వరితంగా పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్లో స్పోర్ట్స్ స్టేడియం క్రీడా నగరం ఏర్పాటు చేయుటకు గాను నగర పరిసరాల్లో 50 నుండి 100 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించాలని ఆర్ డి ఓ కు సూచించారు. కూడా చైర్మన్ ఈనగాల వెంకట్రామి రెడ్డి మాట్లాడుతూ వరంగల్ కొరకు స్పోర్ట్స్ స్టేడియం ఆవశ్యకత ఎంతైనా ఉందని , అదేవిధంగా వరంగల్ నగరం పరిసరాల్లో క్రీడా నగర్ ఏర్పాటుకు ప్రభుత్వ భూమిని గుర్తించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి, కుడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్రావు,కలెక్టరేట్ సూపరిన్టెండెంట్ చంద్రశేఖర్, తాసిల్దారులు నాగేశ్వరరావు, రియాజుద్దీన్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీతో ప్రజలకు సేవాలందించాలి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**తరంగాలు/వరంగల్:క్రైమ్:**

పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు నిజాయితీ సేవాలందించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. వార్షిక పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ తనిఖీ ల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ శివకుమార్ పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీంచారు. పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసికెమెరాలు, సన్నిహిత సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు పెండింగ్ లో తీవ్రమైన నేరాల సి. డి ఫైల్స్, స్థిరస్తి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ రికార్డులను తడువుగా తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని, ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని, అరెస్ట్ చేసిన ఇతర రాష్ట్రాలకు చెందిన నేరస్థుల సమాచారాన్ని సంబంధిత రాష్ట్రాలకు అందజేయాలని. పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలి. కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ,వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, ఇన్స్ స్పెక్టర్ శివకుమార్ తోపాటు ఎస్. ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.

## దోపిడి లేని సమాజం కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తాం

**-సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు**




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల సిపిఐ విస్తృత మండల కౌన్సిల్ సమావేశం మారుపాక మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గోద శ్రీరాములు జిల్లా కార్యదర్శి హాజరై వారు మాట్లాడుతూ దోపిడి రహిత సమాజం నిర్మాణం కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్నామని ఈనాటికి కూడా దేశంలో పెట్టుబడిదారు వ్యవస్థను కార్పొరేట్ దోపిడి వ్యవస్థను కేంద్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ప్రధానమైనది నిరుద్యోగ సమస్య పరిష్కరించడం లేదని అన్నారు. ఉచిత విద్య తప్పనిసరిగా కొనసాగించడానికి గ్రామాల్లో పట్టణాల్లో ఉచిత వైద్య సదుపాయాలు అందించాల్సింది ఎంతో ఉందని అన్నారు. ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నాం, అసంఘటిత కార్మికులకు పార్లమెంట్లో సమగ్ర చట్టం తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం ఆ కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణ మాఫీ చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యం సహకరిస్తే లేనందున జల్లి రాములు మండల కార్యదర్శిగా వైదొంగడం జరిగినది. ఈ సమావేశంలో ప్రజా సమస్యలు చర్చించి తదుపరి నూతన కమిటీ ఎన్నికైనది. కార్యదర్శిగా మారుపాక వెంకటేష్, సహాయ కార్యదర్శిగా బత్తిని నరేష్ , కార్యవర్గం 12 మంది, కౌన్సిల్ 34 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ నెలలో పెద్ద ఎత్తున పార్టీ జనరల్ బాడీ సమావేశం జరపాలని నిర్ణయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, కుస్మాని హరిచంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పేర బోయిన మహేందర్, మండల కార్యవర్గం సభ్యులు జల్ది రాములు, జక్క దయాకర్ రెడ్డి, గుర్రం రాజమణి, యాస బుచ్చిరెడ్డి, సోలిపురం లింగారెడ్డి, బొబ్బిలి లాల్ రెడ్డి, మహమ్మద్ నయీమ్, మారుపాక అంజయ్య, సుంకరి రామచంద్ర, మారుపాక స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ పై సుప్రీంకోర్టులో తీర్పునీయడం అర్హనీయం

**-జిల్లా నాయకులు కుమ్మరి కుంట్ల గణేష్ మాదిగ**





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు మేడి పాపయ్య నాయకత్వంలో 30 సంవత్సరాలు ఏబిసిడి వర్గీకరణ సాధనకై గురువారం రోజు సుప్రీంకోర్టులో ఎస్సీల వర్గీకరణ ఏబిసిడిలుగా అమలు చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చినందుకు ఆరుగురు జడ్జిలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. గత 30 సంవత్సరాలు నుండి ఎస్సీలను ఏబిసిడిలుగా విభజించాలని ఎన్నో పోరాటాలు చేయటం వలన కోర్టు మాకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం పట్ల ఎమ్మార్పీఎస్ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నాము. ఆనాడు ఏబిసిడి వర్గీకరణ సాధనకై అమరులైన మాదిగలు వారి ఆత్మ శాంతి ఈరోజు కలిగిందని మేము భావిస్తున్నాం. ఏదైతే జాతి కోసం జాతి ప్రయోజనాల కోసం ఏబిసిడి వర్గీకరణకై అమలు చేయాలని భవిష్యత్తులో మా పిల్లలు విద్య వైద్య రాజకీయ ఆర్థిక రంగాల్లో అవకాశాలు వస్తాయని మేము భావిస్తున్నాం. ఈరోజు చారిత్రక తీర్పు ఎందుకంటే గత 30 సంవత్సరాలు నుండి ఏబిసిడి వర్గీకరణ సాధనకై పోరాటం చేస్తున్నాము ఆ పోరాట ఫలితమే ఈరోజు నిదర్శనమని తెలియజేస్తున్నాం .రాష్ట్రాలుగా అమలు చేయొచ్చు ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేను అమలు చేస్తా అని మాట ఇవ్వడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ మాదిగల పట్ల చిత్తశుద్ధి ఉంది అని ముఖ్యమంత్రి ప్రకటన చేయటం వల్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం అని అన్నారు. గురువారం రోజు ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో కేకు కట్ చేసుకుని స్వీట్లు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా నాయకులు వస్తుప్పల స్వామి మాదిగ, వస్తుప్పల ఎల్లయ్య మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు కదిరే నవీన్ మాదిగ, మాజీ మండల అధ్యక్షులు పంది రవీందర్ మాదిగ, మండల నాయకులు గట్టు శంకర్, కదిరి దశరథ, పోలేపాక సుశీల, గంగారం చంద్రయ్య, సంఘపాక స్వామి, సీనియర్ నాయకులు మేడి బాలకృష్ణ, మేడి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం






### –జీ డబ్ల్యూ ఎం సి వరంగల్ జిల్లా మెడికల్ &హెల్త్ ఆధ్వర్యం లో అవగాహన

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
వర్షాకాలం నేపథ్యం లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న తరుణం లో వాటి నిర్మూలనకు పాఠశాలల్లో బల్దియా వైద్య ఆరోగ్య శాఖ వరంగల్ సంయుక్తం గా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జీ డబ్ల్యు ఎం సి బయాలజిస్ట్ మాధవ రెడ్డి తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కార్యక్రమ నిర్వహణ లో భాగం గా గురువారం జిల్లా పరిధి లోని దేశాయి పేటలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దోమలు ఈగలు వల్ల ప్రబలే వ్యాధుల గురించి అవగాహన కలిగిస్తూవ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించినట్లయితే ప్రమాదకరమైన డెంగ్యూ నుండీ రక్షించకోవచ్చని ఇందులో భాగంగా మన ఇంటి పరిసరాలలో నిరుపయోగం గా ఉన్న పాత్రలు, పూలకుండీలు కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ గ్లాసులు, సీసాలు కూలర్ల యందు నీటి నిల్వలు లేకుండా చూడాలని డెంగ్యూ వ్యాధి కారకం ఏడిస్ దోమ అని దీనినే టైగర్ దోమ అని వ్యవహరిస్తారని ఇది ఎక్కువగా ఇంటి పరిసరాలలో నిల్వ ఉన్న మంచి నీటి లో అభివృద్ధి చేందుతుందని ఇది ఎక్కువగా రోజువారీ సమయం లో కాటు వేస్తుందని పిల్లలు, పెద్దలు తప్పక శరీరమును పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలని ఈ సీజన్ ముగిసే వరకు ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడడం వేడి ఆహారం తీసుకోవడం ఆహారం పై పాత్ర లు ఉంచడం ద్వారా ఈగలు వాలకుండా చూసుకోవచ్చుననని బయలజిస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ధరం సింగ్ హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్, బల భద్ర రవి, హెల్త్ అసిస్టెంట్ లు యు ఎం ఎస్ సిబ్బంది ,ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలు కొండమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సాయం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం మధిర కామునిగూడెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లోడి మల్లయ్య (మాజీ వార్డు సభ్యులు),సత్తయ్య, అంజయ్య, యాదగిరి తల్లి కొండమ్మ మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మృతురాలు లోడి కొండమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య స్పూర్తితో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ వారి కుటుంబానికి 5000–/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, నాయకులు బంధువులు లోడీ శ్రీను, లోడి శ్రీశైలం ,లోడి పెంటయ్య, బీసు నరహరి, లోడి కనకయ్య, మధు, మల్లయ్య, లోడి సోములు, కమ్మగాని శంకర్, గుండెగాని కిరణ్, యాస సుభాష్ రెడ్డి, దిగోజు భరత్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా పథకానికి ఇంకా 4 రోజులే

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం, మోటాకోండుర్ మండలాలకు చెందిన రైతులు రైతు బీమా సౌకర్యం తెలంగాణ ప్రభుత్వం కల్పించిందని దానిని ఉపయోగించుకోవాలని ఉమ్మడి మండలాల వ్యవసాయ అధికారిని ఎస్ సుజాత తెలిపారు. ఈ సందర్భంగా పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో కొత్తగా పట్టాదారు పాస్ బుక్ పొంది ధరణి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ తేదీ: 28 – 06 – 2024 కి పూర్తి చేసుకున్న ఆర్ ఎఫ్ఆర్ పట్టాలు/సాధారణ పట్టాలు పొందిన 18 నుండి 59 ఏళ్ళు వయస్సు ఉన్న రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఆధార్ కార్డులో వయస్సు 14 – 08 –1965 నుండి 14 –08 – 2006 మధ్య ఉన్న రైతులు అర్హులు. కావాలిసిన పత్రాలు :1)రైతు పట్టా పాస్ పుస్తకం. 2)ఆధార్ కార్డు జిరాక్స్. 3)నామినీ ఆధార్ కార్డు జిరాక్స్. 4)రైతు బీమా దరఖాస్తు ఫారం. దరఖాస్తులను రైతు స్వయంగా వెళ్లి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు ఆగస్టు 05 వ తేదీలోగా అందచేయాలని అన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం ఉండి ఇంతకు ముందు నమోదు చేసుకొనని రైతులు కూడా పూర్తి వివరాలతో సంబంధిత ఏఈఓ ను సంప్రదించాలని అన్నారు. రైతు ఏవిధంగా మరణించిన వారి కుటుంబాలకు 5 లక్షల రైతు బీమా పరిహారం అందుతుంది.కావున 2024 ఆగస్టు 05 తేదీలోగా బీమా చేసుకోవాలని ఇంకా నాలుగు రోజులు మాత్రమే అవకాశం ఉందని అన్నారు.

# సేవా కార్యక్రమాల్లో పాల్గొనండి

### -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**తరంగాలు/హన్మకొండ :క్రైమ్:**
పదవీవిరమణ అనంతరం పోలీస్ అధికారులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి బుధవారం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పదవీవిరమణ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గోని, పదవీవిరమణ చేస్తున్న అదనపు డీసీపీ రాగ్యానాయక్, ఇన్స్ స్పెక్టర్ దామోదర్, ఎస్సైలు గాలిబ్ షరీప్, కుమార స్వామి,ఎ.ఎస్. ఐలు సుధాకర్, మక్బూల్ మోహినుద్దీన్, ప్రేమ్ సాగర్, ముసలయ్య, జైపాల్ రావు, వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ అంజయ్య లను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పనిచేయడంమే కాకుండా క్లిష్టసమయాల్లో విధులు నిర్వహించి నేడు శాంతియుతమైన వాతరణం కల్పించడంలో వీరు ప్రధాన కారుకులని, నేటి తరం పోలీసులకు వీరు స్పూర్తిగా నిలుస్తారని. ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం వారి కుటుంబ సభ్యులని, కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని, ఆరోగ్యం పట్ల కూడా అశ్రద్ద వహించవద్దని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ కార్యక్రమములో అదనపు డీసీపీ లు సంజీవ్ సురేష్కుమార్, ఏసీపీ అనంతయ్య, ఆర్.ఐలు శ్రీనివాస్,స్పర్జన్ రాజ్ ,సతీష్,ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్కుమార్తో పాటు పదవీవిరమణ పోందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

# వీరతెలంగాణ సాయుధ పోరాట యోధుడు విప్లవ దృవతాం కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి

### – ఆగస్టు 1న 18వ వర్ధంతి

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో గురువారం రోజు ఆగష్టు 1 తేదిన అమరజీవి కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 18 వ వర్ధంతి తెలంగాణ సాయుద పోరాట విప్లవ యోదుడు నాటి భూస్వామ్య నిజాం రజాకారు దౌరన్యాలను ఎదిరించేలా ప్రజల్లో విప్లవాగ్ని రగిలించిన దీరుడు ప్రజలకోసం అనేక అటుపోట్లు నిర్బందాలను అదిగమించి పీడిత ప్రజల పక్షాన నిలిచిన ప్రియతమ నేత మహోత్తర తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో సముచిత పాత్రను పోషించారు. ఆయుధాలను సమకూర్చడంలోను, తన ధళసభ్యులను ఉత్సహా పరచడంలోను , విపత్కర పరిస్థితి ఎదురైనపుడు మెలకువగా చాకచక్యంగా, వ్యవహరించడంలో నూ బహునేర్పరి ఆయన. అయిలమ్మ భూపోరాటం, దొడ్డీ కొమురయ్య నెలకోరిగిన ఉదంతం నుంచి కృష్ణమూర్తిగారి కార్యచరణ ముమ్మురమైంది గ్రామాల్లో ప్రజలను చైతన్యపరచడం , అడవుల్లో ధళాలను నడపడం




ఆయన రోజువారి కార్యక్రమం అయింది అజ్ఞాత జీవితంలో రాజన్న గా వెలుగొందాడు. ఇప్పటికీ నల్లగొండ రంగారెడ్డి జిల్లాలో ఆనాటీ పోరాట ప్రస్తాన వచ్చినపుడు రాజన్న పేరు మార్మోగుతుంది.పోరాట కాలంలోనే అడవుల్లో వున్నపుడు తన దళ సభ్యురాలు శారదమ్మను వివాహం చేసుకున్నాడు .నేటి జనగామ జిల్లా దేవరుప్పుల మండలం నిర్మాల గ్రామంలో 1921 లో కాచం యశోదమ్మ రాంచంద్రయ్య దంపతులకు జన్మించారు 2006 లో ఆనారోగ్యంతో మరణించారు నేటి తరానికీ కృష్టమూర్తి జీవితం ఆదర్శం ఆయన జీవిత చరిత్ర ప్రజా ఉద్యమంలో నేను అనే పుస్తకాన్ని ప్రతి ఒకరు చదవాలి ఆయన నడిచిన పోరుబాటలో ప్రజలను చైతన్యం చేస్తూ కష్టజీవుల రాజ్య స్థాపన కోసం ఉద్యమించాలి అని ఆత్మకూరు ఎం మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడారు ఆత్మకూరు ఎం మండలంలో కురెళ్ళా , పల్లేర్ల గ్రామాలలో కాచం కృష్ణమూర్తి గారి చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించినారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్దర్శులు తుమ్మాలగూడెం యాదయ్య, గుండెబోయిన స్వామి,మండల కమిటీ సభ్యులు నాయిని కృష్ణ రెడ్డి, బాషబోయిన రాములు, నాయిని రాం రెడ్డి నాయిని యాది రెడ్డి,బండ బీరయ్య , కురేళ్ళ నర్సయ్య మారుపాక సత్తయ్య, లోడీ గోపాల్ ,నోముల స్వామి, బొందుల మాత్స్యగిరి,మహేష్, నవీన్,నిమ్మల చంద్రమ్మ, కంబాలపల్లి సొమ్మక్క,పిట్టల రామలక్ష్మి తదితరుల పాల్గోన్నారు.

## రేవంత్ రెడ్డి భేషరత్తుగా క్షమాపణ చెప్పాలి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డిని కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి భేశరత్తుగా క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిండు అసెంబ్లీలో ఆడబిడ్డను కన్నీరు పెట్టించే విధంగా మాట్లాడడం రేవంత్ రెడ్డికి తగదు అన్నారు. మహిళల సహనాన్ని పరీక్షించోద్దని మహిళా లోకం కన్నెర్ర చేస్తే ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. మహిళలను రేవంత్ రెడ్డి గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. వెంటనే మహిళా ఎమ్మెల్యేలపై చేసిన వాక్యాలను అసెంబ్లీ సాక్షిగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తాజా మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, మాజీ జిల్లా రైతుబంధు డైరెక్టర్ బీసు ధనలక్ష్మి, పద్మ ,శశికళ, సంగీత ,లక్ష్మి ,అండమ్మ, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# ఎస్సీ వర్గీకరణకు సుప్రీం సంచలన తీర్పు





**-సుప్రీం తీర్పు తో అంబరాన్ని అంటిన మాదిగల, ప్రజా స్వామిక వాదుల సంబరాలు**
**-సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని నిలబెట్టింది**
**-సామజిక న్యాయం వైపు నిలబడింది**
**-ఇది రాజ్యాంగ స్పూర్తికి నిలువెత్తు నిదర్శనం**
**-ముప్పై ఏళ్ళు ఉద్యమాన్ని నిలబెట్టిన ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ సంకల్పానికి ఇది నిదర్శనం.**
**-30 యేండ్లకు నెరవేరిన మాదిగల న్యాయం పోరాటం**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండలంలో గురువారం రోజు ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూల తీర్పు ఇవ్వడంతో ఆత్మకూర్ (ఎం ) మండల కేంద్రంలోని భువనగిరి - మోత్కూర్ రహదారి వద్ద ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి,స్వీట్లు పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ అన్యాయం మీద - న్యాయం,అధర్మం మీద - ధర్మం,అసత్యం మీద - సత్యం,ఓటమి మీద - విజయం గెలిచింది అని ఉమ్మడి రిజర్వేషన్ల వల్ల మాదిగలు, ఉపకులాలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయరంగాల్లో నష్టం జరుగుతుందని ఎస్సీలను ఏ, బీ, సీ, డీ లుగా వర్గీకరించడం ద్వారా అన్నీ ఉపకులాలకు అన్నిరంగాల్లో న్యాయం జరుగుతుందని మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పియస్ ను 1994 లో ఏర్పాటుచేసి ముప్పై ఏళ్లుగా సబ్బండ వర్గాల సహకారంతో అలుపెరుగని పోరాటం చేశారని ఈ పోరాటంలో ఎందరో మాదిగ బిడ్డలు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. గత ప్రభుత్వాలు సహకరించక పోవడం వళ్ళ ఈ పోరాటానికి 30 ఏళ్ళు పట్టిందని ఈరోజు సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ న్యాయమైనది అని గుర్తించి ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం తీర్పు ఇవ్వడం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని నిలబెట్టిందని సామజిక న్యాయం వైపు నిలబడిందని ఇది రాజ్యాంగ స్పూర్తికి నిలువెత్తు నిదర్శనమని ముప్పై ఏళ్ళు ఉద్యమాన్ని నిలబెట్టిన ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ సంకల్పానికి ఇది నిదర్శనం అని ఎస్సీ వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం నుండి సుప్రీం కోర్టు ధర్మాసనానికి అనుకూలంగా నివేదిక ఇవ్వడంలో ప్రధాన భూమిక పోషించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ, హెూమ్ మంత్రి అమిత్ షా లకు,మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లకు,ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడుకు, వర్గీకరణ అమలు తక్షణమే చేస్తామని అసెంబ్లీలో ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు ఈ తీర్పు ద్వారా దీనికి సహకరించిన సబ్బండ వర్గాల ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు ప్రతీ ఒక్కరికి పేరు, పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ సంబరాల కార్యక్రమంలో ఎమ్మార్పియస్, యం యస్ పీ నాయకులు గట్టు రాములు మాదిగ, మందుల లింగ స్వామి మాదిగ, యం యస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ, జూబ్లీహిల్స్ మహేష్ మాదిగ, సీనియర్ నాయకులు మందుల ఈసాక్ మాదిగ, సుంచు శ్రీనివాస్ మాదిగ, గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ, గట్టు శ్రీరాములు మాదిగ, గంధమల్ల రమేష్ మాదిగ,యం. ఈ. ఎఫ్ నాయకులు ఆడెపు భిక్షపతిమాదిగ, యూత్ నాయకులు గట్టు విజయ్ మాదిగ, బొడ్డు ప్రభాకర్ మాదిగ,సూరారం నవీన్ మాదిగ,గట్టు అజయ్ మాదిగ,దుప్పెల్లి రాకేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సుప్రీంతీర్పుకు హర్షం వ్యక్తం చేసిన బండ్రు శోభరాణి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పుని గౌరవిస్తు హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్పర్సన్ బండ్రు శోభరాణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ 30 ఏళ్ల తర్వాత అమలు కావడం చాలా సంతోషకరమని ఈ ఉద్యమంలో ఎంతోమంది ప్రాణ త్యాగం చేశారు.వారి త్యాగఫలమే ఈ రోజు వచ్చిన వర్గీకరణ సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు .ఈ తీర్పు కాంగ్రెస్ పార్టీ విజయం. కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఉషామెహ్రా కమిషన్ యొక్క నివేధికా ఆధారంగానే గురువారం రోజు ఏడుగురు జడ్జీలతో కూడిన ధర్మాసనం వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగింది. ఇచ్చిన వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా వెంటనే దేశంలో మొట్టమొదట తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చేపడతామని వారు స్పష్టం చేయడం జరిగింది . ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## వాహన తనిఖీలతో అక్రమ రవాణా అసంఘిక కార్యకలాపాలకు చెక్



**మహబూబాబాద్ తరంగాలు** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ గారి ఆదేశాలమేరకు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. తద్వారా గంజాయి, గుట్కా అక్రమ రవాణా, మరియు అసంఘిక కార్యకలాపాలు అడ్డుకట్టగా ఉంటాయని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ అధికారులకు సూచించారు.

## నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే

**-ఏఐవైఏఫ్**
**-5వ తేదిన భువనగిరిలో జరిగే యువజన సమాఖ్య జనరల్ బాడి సమావేశాన్ని జయప్రదం చేయండి**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలకులదేనని, కాంగ్రెస్ ప్రభుత్వం సత్వరమే జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని ఏ ఐ వై ఎఫ్ జిల్లా అద్యక్ష ప్రధాన కార్యదర్శి ఎల్లంకి మహేష్ ,పేరబొయిన మహేందర్ డిమాండ్ చేశారు.ఆత్మకూరు(ఎం) మండల కమిటి సమావేశంలో వారు మాట్లాడుతూ నిరుద్యోగులకు ప్రభుత్వ రంగ సంస్థల ద్వారానే ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు పెద్దపీట వేయాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని పోటీ పరీక్షలు రాసే కొత్త అభ్యర్థులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. 2023 విద్య సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మంది ఉన్నారని. వాస్తవానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేసినదని, పోటీ పరీక్షల నిర్వహణలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా లక్షలాదిమంది యువత భవిష్యత్ అంధకారంలోకి నెట్టివేయబడిందని వారు గుర్తు చేశారు. టీజీపీఎస్సీలో జరిగిన పరీక్ష ప్రశ్న పత్రాల లీకేజీ ల కారణంగా నిరుద్యోగులలో అసహనం వ్యక్తం అయిందని, దీని కారణంగానే లక్షలాది మంది నిరుద్యోగులు గత ప్రభుత్వాన్ని జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించి ఇంటికి సాగనంపారని వారు అన్నారు. మరల ఎన్నో ఆకాంక్షలతో తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ తో నైనా తమ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుంటున్న యువత ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని అన్నారు. ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించాలని, పరీక్షలు నిర్వహించాలని, ఫలితాల విడుదల, నియామకాలు వంటివి పారదర్శకంగా చేపట్టాలని ఇవ్వన్నీ జరగాలంటే ఉద్యోగ కాలమానిని విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్ష కార్యదర్శులు బత్తిని నరేష్,ఎండి నయీమ్,బాషబొయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలన్నని విమర్శిస్తే ఊరుకునేది లేదు

**-ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గుడ్ల నరేష్ కుమార్**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్నపై తప్పుడు మాటలు మాట్లాడిన టిఆర్ఎస్ బిజెపి నాయకులు. బీజేపీ నాయకులకు మతిభ్రమించి మాట్లాడుతున్నారు.గత టిఆర్ఎస్ పాలనలో యాదగిరిగుట్టకు వచ్చే భక్తులకు కనీస వసతులు కూడా కల్పించలేదు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత బీర్ల ఐలన్న 300 ఆటో కుటుంబాలకు అండగా నిలబడ్డాడు. గత ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు తీరని అన్యాయం జరిగింది. అలాంటి ఆటో కార్మికులకు గతంలో ఏ విధంగా అయితే కొండపైకి ఆటోలు నడుపుకున్నారో అదేవిధంగా గుట్ట పైకి ఆటోలు వెళ్లడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ఆటో కార్మికులకు న్యాయం చేసిన వ్యక్తి ఐలన్న.కొండపైన విషయానికి వస్తే గతంలో స్వామివారిని దర్శించుకోవడానికి స్థానికులకు కూడా ఇబ్బంది ఉండేది. కొన్ని సంవత్సరాల తరబడి ఆనవాయితీగా వస్తున్న శనివారం దర్శనంతో పాటు ప్రతి మంగళవారం స్థానికులకు గర్భగుడి దర్శనం కల్పించిన నాయకుడు బీర్ల అయిలన్న. కొండపైన వచ్చే భక్తులకు బస చేసుకోవడానికి కూడా వీలు కల్పిస్తూ డార్మెటరీ హాల్ ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులకు బాత్రూములు కూడా లేకుండే ఐలన్న చలవతో బాత్రూములు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. వేసవి కాలంలో భక్తుల సౌకర్యార్థం చలవ పందిర్లు ఏర్పాటు చేశారు.నిత్యం ప్రజా సేవలో ఉంటూ ప్రజా సమస్యలపై పని చేసే నాయకుడు బీర్ల అయిలన్న అలాంటి నాయకుడుని పట్టుకొని లంచం తీసుకున్నాడు అని చెప్పేసి మాట్లాడడం సరైన పద్ధతి కాదు. మాట్లాడే ముందు మనం ఏం మాట్లాడుతున్నాం దానిని నిరూపించగలమా లేదా అని ఆలోచించి మాట్లాడాలి. ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడడం బిజెపి నాయకులకు తగదు. దమ్ముంటే బిజెపి నాయకులు టిఆర్ఎస్ నాయకులు మీరు చేసిన వ్యాఖ్యలను నిరూపించుకోవాలని నిరూపించుకోలేని పక్షంలో యావత్ తెలంగాణ ప్రజలకు మరియు ముఖ్యంగా యాదగిరిగుట్ట ప్రజలకు మీరు క్షమాపణ చెప్పాల్సి ఉంటుంది. అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడడం మీకు మంచిది కాదు అని ఇదేవిధంగా మీరు ప్రవర్తిస్తే ప్రజలే మీకు సరైన గుణపాఠం చెప్తారని ఆలయ ఉద్యోగుల ట్రాన్స్ఫర్ విషయంలో ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడుతూ ఉద్యోగుల పిల్లల చదువుల కోసం ఆలోచించి ఆరు నెలలు గడువు ఇవ్వమని మాత్రమే వారు మంత్రికి మనవి చేసుకున్నారు. యాదగిరిగుట్టను అభివృద్ధి చేయండి అని చెప్పేసి అసెంబ్లీలో ఎమ్మెల్యే మాట్లాడడం జరిగింది. యాదగిరిగుట్ట అభివృద్ధి పేరుతో భూములు కోల్పోయిన వారికి సరైన న్యాయం జరగలేదు అని వారికి రావలసిన డబ్బులు సకాలంలో ఇవ్వాలని అసెంబ్లీ సాక్షిగా బీర్ల ఐలన్న మాట్లాడడం జరిగింది.ఇన్ని విషయాలు ఐలన్న అసెంబ్లీలో ప్రస్తావిస్తే బిజెపి వాళ్లకు మరి చెవులు వినబడట్లేదు. వాళ్లకు మతి ఉండి మాట్లాడుతున్నారో మతి లేక మాట్లాడుతున్నారో ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని ఇలాంటి మాటలు మళ్లీ పునరావత్వం కాకుండా చూసుకోవాలని బిజెపి మరియు టిఆర్ఎస్ నాయకులను హెచ్చరిస్తున్నాను అని అన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు అనుకులంగా తీర్పు చెప్పిన సుప్రీంకోర్టు

**-అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బాంబులు కాల్చి, స్వీట్లు పంపిణీ**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో గురువారం రోజు సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ అంబేద్కర్ కి పూ లామాలలేసి బాంబులు కాల్చి స్వీట్లు పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరెళ్ళరమేష్ మాదిగ మాట్లాడుతూ మాదిగల స్థిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ. ఈ వర్గీకరణ సాధనకు30 సంవత్సరాలుగా ఎన్నో కష్టనష్టాలకు ఓర్చిఎన్నో అవంతరాలను ఎదుర్కొని సాగిన ఎమ్మార్పీఎస్ పోరాటంలో ఎంతో మంది అమరులు కావడం జరిగింది. వారి ఫలితం వివిధ వర్గాల పెద్దల సహకారం గురువారం వెలువడిన సుప్రీంకోర్టు వర్గీకరణ తీర్పు ఫలితం న్యాయబద్ధంగా వర్గీకరణకు అనుకూలమైన తీర్పు రావడం జరిగింది. ఎమ్మార్పీఎస్ గా మేము స్వాగతిస్తూ దీనికి సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు నార్కట్పల్లి సహదేవ్, తుమ్మలగూడెం సాయి కిరణ్, గడ్డం సురేష్ ,ఉప్పల సాయి, ఎల్లంకి శంకర్, కూరెళ్ళ మచ్చగిరి ,రాంపాక ఉపేందర్, కూరెళ్ల మచ్చగిరి, కూరెళ్ళ స్వామి, తుమ్మలగూడెం రంగయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా సుశృత గ్రామీణ వైద్యుల సంఘం ఎక్జిక్యూటీవ్ మెంబర్ సుదగాని లక్ష్మయ్య గౌడ్, నార్కట్పల్లి సోమయ్య, జోగు సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# కరంట్ షాకుతో చనిపోయిన వ్యక్తికి నష్ట పరిహారం ఇప్పిస్తాను

**-ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని రైస్ మిల్ కాలనీ 7వ వార్డులో కరెంట్ షాక్ కొట్టి చనిపోయిన ముక్క రాజు కుటుంబ సభ్యులకు నష్టపరిహారం ఇప్పిస్తానని కరెంటు అధికారులతో మాట్లాడిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేద కుటుంబకులకు ఇందిరమ్మ ఇండ్లుఅందరికీ వచ్చే విధంగా చూస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరుటౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఎజాస్, శ్రీనివాస్ రెడ్డి, బీజాని భాస్కర్, నీలం వెంకటస్వామి, కల్వకుంట్ల లోకేష్, జూకంటి సంపత్, పర్శ నరేష్,కాసుల భాస్కర్,తదితరులు పాల్గొన్నారు. 7వార్డు కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

# సిజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఈరసాని సుధీర్ రెడ్డి**



**తరంగాలు -నర్సింహులపేట** నర్సింహుల పేట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య నిర్వహించడం జరిగింది ఇట్టి శిబిరాన్ని జిల్లా మలేరియా అధికారి సందర్శించి సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మురుగునీటి నిలువలు ఉన్నచోట ఆయిల్ బంతులు వేయాలని ప్రతి శుక్ర మరియు మంగళవారాలలో డ్రై డే ఫ్రైడే నిర్వహించాలని, గృహాలలో ఉన్నటువంటి వాటర్ ట్యాంకులు కూలర్లు కుండీలు శుభ్రం గా ఉంచుకోవాలని సూచించారు. ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబ.ఈ కార్యక్రమంలో వైద్యులు సుధీర్ రెడ్డి, ఎం.ఎల్.హెచ్.పి అన్వేష్,ఏఎన్ఎం ప్రసన్నకుమారి,కృష్ణవేణి ఆశాలు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అమృతం కన్నా విలువైనది అమ్మపాలు

**-తల్లి పాల వారోత్సవాలు జయప్రదం చేయలి**

**-సిడిపీఓ దేబోరా**





**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:** మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను జయప్రదం చేయాలని సిడిపీఓ దేబోరా కోరారు. మండలం లోని ఇల్లంద సెక్టార్ పరిది లోని 4,5 సెంటర్ లో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ అమృతం కన్నా విలువైనది అమ్మపాలు, చంటిబిడ్డకు ఆరోగ్యంతో పాటు పోషణను అందించి ఆరోగ్య సమాజాన్ని నిర్మించే ఉద్దేశ్యంతో ఈ సంవత్సరం అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతను చాటుదాం అనే నినాదాంతో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ముర్రుపాల ప్రాముఖ్యత, బిడ్డ పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు. ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు బిడ్డకు అందించే అదనపు ఆహారంపై అవగాహన కల్పించడం కోసం కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లంద సెక్టార్ సూపర్వైజర్ చంద్రకళ, లలిత, అరుణ, నీరజ,సువర్ణ, మాధవి,మాధవీలత, స్వప్న,అంగన్వాడి టీచర్లు, మాధవి, భారతి, భాగ్యలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 5 నుండి 9 వరకు రాష్ట్రంలో పారిశుద్ధ్యం,పచ్చదనం

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**






**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఆగస్టు 5 నుంచి 9 వరకు రాష్ట్రంలో పారిశుధ్యం పచ్చదనం పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం క్రింద గ్రామాలు, పట్టణాలలో చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలు, షెడ్యూల్ ను సీఎస్ వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, పారిశుద్ధ్యం, గ్రీనరీ ని పెంచడమే లక్ష్యంగా రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని ఆగస్టు 5 నుంచి ఆగస్టు 9 వరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఆగస్టు 5న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో, ప్రతి పట్టణ వార్డులో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని, ఆగస్టు 6న త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, ఆగస్టు 7న మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, ఆగస్టు 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, ఆగస్టు 9న డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణకు గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డు స్థాయిలో ప్రత్యేక బృందాలను జిల్లా కలెక్టర్ నియమించాలని అన్నారు. ప్రతి గ్రామానికి మండల స్థాయి అధికారిని, మున్సిపల్ వార్డులకు గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించాలని,గ్రామ స్థాయి బృందంలో పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి, ఆశా వర్కర్,గ్రామ సంఘంలోని 3 ఆఫీస్ బేరర్స్, ఇతర గ్రామస్థాయి సిబ్బంది,వార్డ్ బృందంలో స్థానిక కౌన్సిలర్/కార్పొరేటర్, వార్డు అధికారి ప్రత్యేక అధికారి,రిసోర్స్ పర్సన్స్ అధ్యక్షులు ఉంటారని సీఎస్ తెలిపారు. గ్రామాలు, వార్డులలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలను ప్రత్యేక అధికారులు పర్యవేక్షించి నివేదికలను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ కు సమర్పించాలని పేర్కొన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కోసం ఏర్పాటు చేసిన బృందాలు క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం సక్రమంగా అమలయ్యే విధంగా జడ్పి సీఈఓ,డిఆర్డిఓలు జిల్లా పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని అన్నారు. భవిష్యత్తులో సైతం గ్రామాలు, పట్టణాలలో స్వచ్ఛదనం - పచ్చదనం కొనసాగేందుకు ఇక పై ప్రతి నెలలో 3వ శనివారం స్వచ్ఛదనం - పచ్చదనం దినంగా నిర్వహించడం జరుగుతుందని సీఎస్ తెలిపారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని సీఎస్ సూచించారు. మన గ్రామాలు పట్టణాలను పరిశుభ్రత, పచ్చదనం పెంపొందేలా తీర్చిదిద్దాలని, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయ వంతంగా అమలు చేయాలని సీఎస్ అన్నారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రత్యేక అధికారుల నియామకం చేపట్టి, కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. సూచించిన ప్రకారం రోజువారి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, వైరా, మధిర, సత్తుపల్లి మునిసిపల్ కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట శ్రీ గౌతమ్ హై స్కూల్ లో హెడ్ బాయ్ హెడ్ గర్ల్ ఎన్నికలు




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ఆగష్టు 1గురువారం రోజున ప్రజాస్వామ్యంలో అత్యంత కీలక ఘట్టమైన ఎన్నికలపై విద్యార్థులలో అవగాహన కల్పించడం ద్వారా ఉత్తమ భావి పౌరులుగా ఎదుగుతారు. ఎన్నికలు ,ఎన్నికల ప్రక్రియ ఓటు అభ్యర్థులు, పోలింగ్ లెక్కింపు వంటి విషయాలపై అవగాహన కల్పిస్తూ మరియు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి యాదగిరిగుట్ట పట్టణంలో శ్రీ గౌతమ్ హై స్కూల్ కరెస్పాండెంట్ మిర్యాల దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం పాఠశాల హెడ్ బాయ్ హెడ్ గర్ల్ ఎన్నికలను నిర్వహించడం జరిగింది. దాదాపు 750 కి పైగా విద్యార్థిని విద్యార్థుల పోల్ చిట్టి లతో పోలింగ్ బూత్ వరకు వచ్చి క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్న తీరు అందరిని ఆకట్టుకుంది. హెడ్ బాయ్ పదవి కోసం కె .అరుణ్ కుమార్ ఎం . హర్ష రత్నాకర్, బి.మనోజ్ మరియు కె . రాహుల్ పోటీ పడగా, హెడ్ గర్ల్ పదవి కోసం ఎస్ . భార్గవి, ఎం . మానస, బి . నైనిత, ఎండీ సాలేహా, మరియు బి సంహిత పోటీ పడ్డారు. స్కూల్ హెడ్ బాయ్ హెడ్ గర్ల్ గా ఎన్నికైన వారు, క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ పండుగలు వంటి వాటిని ఆర్గనైజ్ చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడం మరియు అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములుగా కావడం వంటివి ఉంటాయి. ఈ విధంగా విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ పెంపొందించుకునే అవకాశం కలుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ మిర్యాల దుర్గాప్రసాద్ తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఉపాధ్యాయులు పి జోసెఫ్, ఎండీ రహీమా, ఏ సురేందర్, శ్రీలత, స్వరూప, స్వాతి, రాణి, జ్యోతి పాల్గొన్నారు. ఓట్లు లెక్కింపు అనంతరం ఎన్నికైన అభ్యర్థుల వివరాలను శుక్రవారం ప్రార్థన సమయంలో ప్రకటించడం జరుగుతుంది అని కరెస్పాండెంట్ దుర్గాప్రసాద్ వివరించారు.

# క్షణికావేశంలో యువతి ఆత్మహత్య



**తరంగలు/హన్మకొండ :క్రైమ్ :** వెయ్యి రూపాయలు ఖర్చు చేసిందని తల్లి మందలించడంతో క్షణికావేశంలో క్రిమిసంహారక మందు తాగి యువతి మృతి చెందిన సంఘటన కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.కెయూసి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సహదేవుడా బాబు గ్రామం కంది గడ్డ తండా చిన్నారావుపేట అను అతను గత కొంతకాలంగా తన కుటుంబంతో కలిసి హన్మకొండ లోని భీమారం ప్రాంతంలో కూలి పనులు చేసుకుంటూ జీవితం కొనసాగిస్తున్నాడు.ఈ క్రమంలో గత నెల 29వ తేదీన తన కుమార్తె సహదేవుడా స్రవంతి (19) ఇంట్లో ఉన్న వెయ్యి రూపాయలు ఖర్చు పెట్టింది.ఈ విషయం తెలుసుకున్న బాబు భార్య సరోజన కూతురు స్రవంతిని మందలించింది. దీంతో క్షణికావేశంతో యువతి ఇంట్లో ఉన్న క్రిమిసంహారక మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు యువతీని ఏకశిలా ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మా కూతురు మృతిపై ఎలాంటి అనుమానం లేదని మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేఇసి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.తన మాటకు అన్న అడ్డు చెప్పాడన్న క్షణికావేశంలో ఓ యువతి నిండు జీవితాన్ని బలితీసుకుంది. కు టుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నగరం లోని మంగువారితోటలో నివసిస్తున్న బొంత రమణి, హేమగిరి రావులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తె అభి(17) ఇంటర్ సెకెండియర్ చదువుతుంది. మంగళవారం తండ్రి హిమగిరిరావు చేపలు తీసుకొచ్చాడు. మధ్యాహ్నం భోజ న సమయంలో కూర విషయంలో అభి తన పెద్ద అన్నయ్య జగదీష్‌తో వాగ్వాదానికి దిగింది. సహజంగా చిన్నతనం నుంచి మొండితనంగా ఉండే అభి.. తన మాటకు అన్నయ్య అడ్డు చెప్పడంతో సాయత్రం ఐదు గంటల వరకు ఎవరితో మాట్లాడ కుండా బయట గదిలోనే కూర్చుంది. రాత్రి 7.45 గంటల సమయంలో తల్లి రమణి వంట చేయడానికి వెళ్లగా.. అభి కనిపించకపోవడంతో హేమగిరిరావుకు చెప్పింది. ఇంట్లో వెతుకుతూ ముందు గదిలో చూడగా.. కిటికీ కర్టన్ పైపునకు చున్నీతో ఉరివేసుకుని కనిపించింది. దీంతో వెంటనే అభిని ఆటోలో రిమ్స్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న వన్‌టౌన్ ఎస్‌ఐ-2 పి.కామేశ్వరరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. తల్లి రమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలి

**-బిఆర్ఎస్ మండల యూత్ మాజీ అధ్యక్షుడు బండి రమేష్**



**తరంగాలు -నర్సింహులపేట** అర్హులైన రైతులకు రెండు లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని నర్సింహులపేట బిఆర్ఎస్ పార్టీ మాజీ యూత్ అధ్యక్షుడు బండి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.గురువారం మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని రెండు లక్షల రుణమాఫీ అర్హులైన రైతులందరికీ వర్తింపజేయాలని అన్నారు.రేషన్ కార్డులో పేరు తప్పు ఉందని,ఆధార్ కార్డులో పేరు తప్పుగా ఉందని కొర్రీలు పెట్టి అర్హులైన రైతులకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఈకార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు కోసం నా భూమిని లాగుతున్నారు

**-నేలకొండపల్లి రైతు ఆవేదన**
**ఇదేమిటిని అడగ్గా దౌర్జన్యానికి పాల్పడుతున్న అధికారులు,కాంట్రాక్టర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా,నేలకొండపల్లి :** కావాలనే రోడ్డు కాంట్రాక్టర్ మాపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడని నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామనికి చెందిన రైతు ఆవేదన వ్యక్తపరిచాడు. ఎక్కడైనా రహదారి నిర్మించే సమయంలో గతంలో ఉన్న రహదారిని దృష్టిలో పెట్టుకొని ఇరువైపులా సమానంగా భూమిని స్వీకరించాల్సిన అవసరం ఉంటది,కానీ చెన్నారం నుండి జక్కేపల్లి వేసే రహదారిలో కాంట్రాక్టర్ దౌర్జన్యానికి పాల్పడుతున్నట్లు మద్దినేని సీతారాములు అనేరైతు ఆవేదన వెలిబుచ్చాడు. రైతుభూమిని అనుమతి లేకుండానే దౌర్జన్యంగా రోడ్డుకు వాడుకుంటూ రైతు పొలంలో 20 టేక్ చెట్లను రెండు మామిడి చెట్లను జెసిపి సహకారంతో తొలగించి రైతును భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు.రైతు కాంట్రాక్టర్ ని ఇదేమిటి అని అడగ్గా నాకు రెవెన్యూ వాళ్లు మ్యాప్ ఇచ్చారు ఆ మ్యాప్ ప్రకారం నేను వెళ్తానంటూ గవర్నమెంట్ భూమి వదిలేసి పట్టా భూమిలోకి దౌర్జన్యంగా వచ్చి పని కొనసాగించట0 వెనకాల ఉన్న అంతరార్థం ఏమిటి అని రైతులు ఆరోపిస్తున్నారు. రహదారి నిర్మించే సమయంలో ఎక్కడైనా టేకు చెట్లను, మామిడి చెట్లను తొలగించాలంటే ఆర్ అండ్ బి వాళ్లు ఫారెస్ట్ అధికారుల పర్మిషన్ కావాలి. తర్వాత ఫారెస్ట్ వాళ్లు ఎమ్యూనికేషన్ చేసి వివరణ ఇచ్చిన తర్వాత పనిచేయాలి. కానీ ఇక్కడ మాత్రం ఆర్ అండ్ బి వాళ్లకి ఈ విషయం తెలిసినట్టుగా అనిపించట్లేదు కానీ ఫారెస్ట్ వారికి సమాచారం ఇవ్వకుండా ఆర్ అండ్ బి వాళ్ళు సొంత నిర్ణయం తీసుకొని కాంట్రాక్టర్ తో కలిసి నిబంధనలకు విరుద్ధంగా రైతు పొలంలో ఉన్న 20 టేకు చెట్లను కాయలు కాసే మామిడి చెట్లను తొలగించడం జరిగింది. కానీ ఈ విషయంలో ఎమ్మార్వో కి ఫిర్యాదు చేసిన ఎమ్మార్వో రేపు వస్తా మా పోస్తా నాకు చాలా పనులు ఉన్నాయి,పరిశీలిస్తాంటు కాలయాపన చేస్తున్నాడనీ రైతు ఆరోపిస్తున్నాడు.ఇలా ఏకపక్షంగా వ్యవహరించే కాంట్రాక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకొని అధికారులు నాకు న్యాయం చేయాలంటూ తన గోడును వెల్లబోసుకున్నాడు.- పూర్తి పూర్తి వివరాలు మరికొద్ది రోజుల్లో తెలియనున్నాయి.

## కొండపోచమ్మ ప్రాజెక్ట్ నుండి తుర్కపల్లి మండలానికి నీటి విడుదలకు సిద్ధం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** కొండపోచమ్మ ప్రాజెక్టు నుండి తుర్కపల్లి మండలానికి నీటిని విడుదల చేయాలని పలు గ్రామాల రైతులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని కోరగా గురువారం రోజు అసెంబ్లీలో సంబంధిత నీటి పారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడారు.రైతుల కోసం కొండపోచమ్మ ప్రాజెక్టు ద్వారా త్వరితగతిన నీటిని విడుదల చేయాలని కోరారు.దీంతో మంత్రి వర్యులు సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు.

## తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయండి

**-జిల్లా కలెక్టర్ జితేష్ .వి పాటిల్.**



**తరంగాలు /భద్రద్రి ప్రతినిధి /** స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ జీతిష్ వి.పాటిల్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవించే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత వివరించి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలిపారు. అదేవిధంగా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు ఆరోగ్య శాఖ సమన్వయంతో తల్లిపాల సంస్కృతి వలన తల్లులకు మరియు పిల్లలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కలిగించాలని, బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ప్రారంభించడం, మొదటి ఆరు నెలలు వయసు వరకు తల్లిపాలు మాత్రమే ఇప్పించడం, ఆరు నెలల మీదట అనుబంధ కుటుంబ ఆహారం అదనంగా ప్రారంభించడం, తల్లిపాలు రెండు సంవత్సరాల వయసు వరకు లేదా వీలైనంత ఎక్కువ కాలం ఇప్పించడం మరియు సరైన పోషణ విధానం పై వారికి వివరించాలని పేర్కొన్నారు. ఆగస్టు మొదటి వారంలో నిర్వహించే ఈ అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించి మెరుగైన ఫలితాలు రాబట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత, పోషణ అభియాన్ జిల్లా సమన్వయకర్త పానుగోటి సంపత్, జిల్లా ప్రాజెక్ట్ అసోసియేట్ బి.రాము, ప్రాజెక్ట్ స్థాయి కోఆర్డినేటర్లు రామకృష్ణ, శ్రీకాంత్, సోనీ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేద్దాం






**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకై అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్యక్షతన రోడ్డు భద్రత సమావేశాన్ని గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డా. అశ్వని తానాజీ, వాకాడ తో పాటు ట్రాఫిక్ పోలీసులు, విద్యుత్తు, మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి, అగ్నిమాపక, రోడ్డు రవాణా కు చెందిన అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ముందుగా ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ అధిగమించేందుకు ప్రధానంగా వున్న సమస్యలపై ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పద్దతి అధికారులకు వివరించారు. ఇందులో ప్రధానంగా నగరంలో ఏడు ప్రదేశాల్లో పార్కింగ్ స్థలాల ఏర్పాటు, రోడ్లపై పనిచేయని కరెంటు స్థంబాల తొలగింపు, పుట్టినరోజు ఫుట్ పాట్ ల పై ఏర్పాటు చేసిన వ్యాపారాస్తులు ఏర్పాటు ప్రచార బోర్ధులతో పాటు , నగరంలో ఇరువైకి పైగా ప్రాంతాల్లో ఫుట్ పాట్ తో ప్రధాన రోడ్లను ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారాలకు తొలగింపు, వ్యాపార సముదాయల్లో సెల్లారులో వ్యాపారం నిర్వహించకుండా కేవలం వాహనాల పార్కింగ్ కోసం వినయోగించేలా చర్యలు, పది ప్రధాన జంక్షన్లలో వున్న పాత సిగ్నల్స్ తొలగించడం, అదే విధంగా కొత్తగా రద్దీగా ఉంటున్న మరో తొమ్మిది జంక్షన్లలో నూతన సిగ్నల్స్ ఏర్పాటు,ప్రమాదంగా మారిన రోడ్ల పై పడిన గుంటల మరమ్మత్తులు, సిగ్నల్స్ పై వున్న తీగల తొలగించాల్సిందిగా పోలీస్ కమిషనర్ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్ సూచించారు. పోలీస్ కమిషనర్ చేసిన సూచనలపై ఇరువురు కలెక్టర్లు స్పందిస్తూ పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను అదేశించారు. అలాగే ట్రై సిటీ ప్రధాన రోడ్డు మార్గం డివైడర్ల ఎత్తును పెంచలసిందిగా ట్రాఫిక్ పోలీసుల సూచన మేరకు డివైడర్ల ఏర్పాటు కు తగు చర్యలు తీసుకోబడుతాయని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ కోసం శ్రమించే ట్రాఫిక్ పోలీసులు వారి సూచనల మేరకు చర్యలు చేపట్టడం ద్వారా వాహనదారులు క్షేమంగా, త్వరితగతిన వారి గమ్యస్థానాలకు చేరుకుంటారని తెలిపారు.ఈ సమావేశంలో డీసీపీ లు రవీందర్, షేక్ సలీమా,డి టి. ఓ పుప్పాల శ్రీనివాస్, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, తిరుమల్, దేవేందర్ రెడ్డి, నందిరామ్ నాయక్, తో పాటు ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఆర్. బి, విద్యుత్తు, అగ్ని మాపక విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

**క్షేత్ర స్థాయిలో ట్రాఫిక్ సమస్యలు పరిశీలించిన అధికారులు**

వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు హనుమకొండ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లు అశోక జంక్షన్ వద్ద పార్కింగ్ స్థలం ఏర్పాటుతోపాటు, అదాలత్ జంక్షన్ లో సిగ్నల్లపై వున్న తీగలను పరిశీలించారు.

# 30 ఏళ్ల ఉద్యమానికి సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పుకు అభినందనలు

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ పిలుపు మేరకు సంబురాలు**
**బూసి మహేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** మాదిగల చిరకాల కోరికైన ఎస్సీ వర్గీకరణ 30 సంవత్సరాల పోరాటానికి గురువారం రోజు భారతదేశ అత్యున్నత న్యాయస్థానము ఇచ్చిన తీర్పు ఎస్సీ ఎస్టీలలో వర్గీకరణ సమర్థనీయం అని తీర్పునివ్వడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ విషయం.ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఆశువులు బాసిన మాదిగ మృత వీరులకు ఆత్మసంతృప్తిరి ఇచ్చే రోజు. ఈ ఉద్యమానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన అన్ని వర్గాల ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు హృదయపూర్వక ఉద్యమాభి వందనాలు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని నిలబెట్టింది సామాజిక న్యాయం వైపు నిలబడింది ఈ తీర్పు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు రాజ్యాంగ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం.ఈ పండుగ రోజు కార్యక్రమం జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జె గిరి, జిల్లా నాయకులు మోత్కుపల్లి రవి, మేకల కుమార్, జలగం క్రాంతి, బొల్లారం శ్రీనివాస్, బూసి కిషన్, మేకల శ్రీకాంత్, బొట్టు నరేష్, బుర్రకాయల మహేష్, మసాపాక విజయ్ కుమార్, జాలిగాం కుమార్, ఎర్రోళ్ళ గంగులు, తూటి శ్రీను, రామారం నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-డిఆర్డిఏ సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ భవాని**



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ డిపిఎం భవాని అన్నారు. గురువారం మండలంలోని ఇల్లంద పద్మశాలి ఫంక్షన్ హాల్ లో గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు ఇంటి ఆవరణము కాళీ పాత్రలోనూ పరిసర ప్రాంతాల్లో నీటి గుంటలలో నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు బోర్లించాలని సూచించారు. లేనిచో నిలువ నీటిలో దోమల సంతతి పెరిగి, వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. చిన్నపాటి నిర్లక్ష్యంతో వ్యాధుల బారిన పడి తీవ్ర నష్టాలను చవిచూడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీఎం లు వీర్ల వేణు, సుధాకర్, సీసీ గోలి కొమురయ్య, వివో అధ్యక్ష కార్యదర్శులు ఎండి నజీమా, స్వప్న, ఎండి జహీరాబాను, మోడెం సుమలత ,కవిత, హర్షవర్ధిని ,మాధవి, రాధిక, మమత, వివో ఏలు తక్కలపల్లి శోభ, ఆకుల స్రవంతి ,రమ్య, కత్తి స్రవంతి, రమ, మహిళా సంఘాల సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

# మహిళలను అవమానించడమేనా ఇందిరమ్మ రాజ్యమంటే

**-బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** నిండు శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి మహిళ ఎమ్మెల్యేల పట్ల అత్యంత అవమానకరంగా ప్రవర్తించారని, ఇదేనా తెలంగాణాలో ఇందిరమ్మ రాజ్యమని మాజీ జడ్పీటీసీలు తోటకూరి అనురాధ, కర్రె కమలమ్మ, పార్టీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం స్వాతిలు అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డితో పాటు తెలంగాణ మహిళా సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి ప్రస్తుతం ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కూడా, రాష్ట్రంలో ఎంతో హుందాగా ఉంటు, నిత్యం ప్రజలకు సేవ చేసే గుణం వారిలో ఉందని, అలాంటి మహిళ నేతలను ఇంత చులకనగా మాట్లాడటం సిగ్గు చేటన్నారు. ఇందిరమ్మ రాజ్యమని, మహాలక్ష్మి పథకమని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇలా అవమాన పరిచి మాట్లడటం తెలంగాణలోని మహిళా సమాజాన్ని అంతా కించపరచడమే అని పేర్కొన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేండ్లు మహిళలకు మంచి గౌరవం ఇచ్చారని గుర్తు చేశారు. అసెంబ్లీలో మహిళ ఎమ్మెల్యేలను అవమానించిన సీఎం రేవంత్ రెడ్డి అదే అసెంబ్లీలో క్షమాపణ చెప్పాలని, లేకుంటే రాబోయే రోజుల్లో మహిళలమంతా కలిసి గుణపాఠం చెబుతామన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ఆవుల మమత సాయి యాదవ్, కోఆప్షన్ సభ్యురాలు రిజ్వానాయాకూబ్ ఉన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలుగా

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు. గంజాయి మరియు ఇతర Can□t పదార్థాల వినియోగం పట్ల కలిగే నష్టాలపై కేయుసి పోలీసుల కిట్స్ కళాశాలలో డివిజన్ పోలీసుల అధ్వర్యంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విధ్యార్థులకు గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గోని విద్యార్థులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని. ఈ ప్రమాదం భారీన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని. కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాల సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలి పోతుందని. కొంత మంది వ్యక్తులు తమ డబ్బు సంపాదన కోసం గంజాయి లాంటి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతోందని. ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యువత బలికావద్దని. ఎన్నో అశలతో మిమ్మల్ని ఉన్నత చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఎలాంటి వేదనకు గురౌవుతున్నారు. ప్రతి ఒక్కరు మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించండి మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయని యువత గ్రహించాలని. అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహన కల్పించాలని. ప్రధానంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వం ప్రత్యేక చోరవ చూపిస్తోందని. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కడ్కైనా మత్తు పదార్థాలు సేవిస్తున్న, రవాణా, విక్రయాలు పాల్పడుతున్న వారిపై పట్టుకోవడే ఈ విభాగం ప్రత్యేకతని. ఎవరైన మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన 8712584473కు సమాచారం అందించడం ద్వారా వారిపై తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని. పెద్దఎత్తున గంజాయి సమచారం అందించిన వారికి నగదు పురస్కారం కూడా అందజేయబడుతుందని. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని, మనందరం గంజాయి రహిత కమిషనరేట్ గా మారుద్దామని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించడంతో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన వాల్ పోస్టర్లను పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సమావేసంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, హనుమకొండ ఎసిపి దేవేందర్ రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, నార్కోటిక్ విభాగం ఏసీపీ సైదులు, కిట్స్ ఇంజరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి, కె యూసి ఇన్స్ స్పెక్టర్ సంజీవ్,నార్కోటిక్ విభాగం ఇన్స్ స్పెక్టర్ సురేష్తో పాటు కళాశాల అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గోన్నారు.

# ఇల్లందలో మహిళా సంఘాల పనితీరు అద్భుతం









**-మహిళలు లక్షాధికారులుగా ఎదిగారు**
**ఇక్కడి ఉద్యోగుల సేవలు ప్రశంసనీయం**
**అందరికీ ఆదర్శం ఇల్లంద మహిళలు**
**గ్రామ ప్రజలు, ఉద్యోగులు అందించిన సహకారం మరువలేము**
**సెంట్రల్ సెక్రటేరియట్ అధికార బృందం సభ్యులు**

**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:** గ్రామీణ ప్రాంతాల్లో జరిగే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ, అభివృద్ధి పథకాలను పరిశీలించి అధ్యయనం చేయుటకు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఇల్లందకు వచ్చిన సెంట్రల్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బృందం నాలుగవ రోజు మహిళా సంఘాల సభ్యులతో భేటీ అయ్యారు. మహిళా సంఘాల పనితీరు విధి విధానాలను పుస్తక నిర్వహణ, ఆదాయం-వ్యయాలను అడిగి తెలుసుకుని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు ఆసరా పెన్షన్స్, వ్యక్తిగత బీమా సౌకర్యం, వడ్డీ రాయితీ ( వి ఎల్ ఆర్ ), పీఎం ఈజిపి, పీఎం ఎఫ్ఎంఈ మొదలగు రాయితీ రుణాల వినియోగం సాధించిన ప్రగతిని గురించి సుదీర్ఘంగా చర్చించి అధ్యయనం చేశారు. అంతేకాకుండా సంఘం, వివో ద్వారా పేద మహిళల ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం అందించే సేవలను అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల పనితీరును ప్రశంసించారు. ఈ సందర్భంగా కేంద్ర బృందం సభ్యులు మాట్లాడుతూ... ఇల్లంద మహిళలు వ్యక్తిగతంగా లక్ష నుండి 10 లక్షల వరకు ప్రభుత్వ రాహితీ రుణాలను వినియోగించుకొని లక్షాధికారులుగా ఎదగడం అద్భుతంగా ఉందని కితబుచ్చారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు విలేజ్ మ్యాప్ ను చిత్రీకరించారు. అంతేకాకుండా మధ్యాహ్నము ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయంతో పాటు వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ ను వారు అందించే సేవలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు, ఉద్యోగులు అందించిన సహకారం మరువలేమని సెంట్రల్ సెక్రటేరియట్ అధికార బృందం సభ్యులు నీరజ్ కుమార్, శుభకర్ దీపక్ సునీల్ కుమార్ అమిత్ శర్మ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వెంకటరమణ ,ఎంపీఓ ధనలక్ష్మి, భవాని, ఎపిఎం వేణు, సుధాకర్ ,సీసీ గోలి కొమురయ్య ,టి ఏ రాజు ,పంచాయతీ కార్యదర్శి రామారావు, సెర్ప్ వివోల ప్రతినిధులు భాను, స్వప్న, నజీమా, హర్షవర్ధని, మోడెం కవిత ,వివో ఏలు శోభ ,రమ్య ,స్రవంతి, రమ, అంగన్వాడి ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ వర్గీకరణ పైన సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాము

**-బోనకల్ మండల కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో** జనాభా దమాషా ప్రకారం అందరికీ సమాన న్యాయం,అందరికీ సమాన అవకాశాలు కాంగ్రెస్ తోనే సాధ్యం సాధ్యమని బోనకల్ మండల కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్ అన్నారుఎస్సీ వర్గీకరణ పైన సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే తమ అభిప్రాయాన్ని మీడియాకు తెలియజేస్తూ గతంలో పలుమార్లు ఎస్సీ వర్గీకరణ చేయాల్సిందే కేంద్ర మంత్రులకు కొన్ని నివేదికలను అందజేశామని గుర్తు చేశారు. వర్గీకరణ అంశానికి కట్టుబడి ఉన్నామని, సమాజంలో అందరికీ సామాజిక న్యాయం జరిగేలా తీర్పురావడం హర్షణీయమని అన్నారు. జనాభా దమాషా ప్రకారం సిద్ధాంతంతో ప్రతి వర్గానికి న్యాయం చేయడం కాంగ్రెస్ విధానమని, ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో దేశంలోనే మొట్టమొదటిసారిగా వర్గీకరణ చేసిన రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆయువకుడిని పిలిస్తే పాలేరు నియోజకవర్గ ప్రజలకు సహాయం పలుకుతుంది

**-కష్టాలలో ఉన్న అభాగ్యులకు చేయూతనివ్వడం పదిమంది చేత సహాయం చేసేలా చేయడం అతని గొప్ప మనస్తత్వం ఆయువకుడే దాసోజు రవీంద్రనాథ్ ఠాగూర్**



**తరంగాలు/ పాలేరు ఆర్సి :** పేద ,బీద అభాగ్యుల ప్రజలకు చేయూతనివ్వడం పదిమంది చేత సహాయం చేసేలా చేయడం సోషల్ మీడియా ద్వారా వ్యక్తిగతంగా తనకున్న దానిలో ఎంతోమందికి సహాయం చేస్తూ కూసుమంచి మండల మరియు పాలేరు నియోజకవర్గ ప్రజలకు దాసోజు రవీంద్రనాథ్ ఠాగూర్ అండదండంగా ఉంటున్నాడు. ఆపదలో ఉన్న వారి సమాచారం సోషల్ మీడియాలో తెలుసుకుని అదే సోషల్ మీడియా ద్వారా ఎంతోమందికి సహాయ సహకారాలు అందించిన మంచి మనస్తత్వం కలిగిన వ్యక్తి అతను అంతే కాకుండా విద్యారంగంలో ఎంతోమందికి విద్యార్థుల ఉన్నత చదువుల కోసం సహాయ సహకారాలు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా యువకుడు దాసోజు రవీంద్రనాథ్ ఠాగూర్ కి కూసుమంచి మండలం, పాలేరు నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# ఘనంగా తీజ్ వేడుకలు

**అడవిదేవులపల్లి:** అడవిదేవులపల్లి మండలం చాంప్ల తండా, వస్త్రం తండ గ్రామలలో గిరిజన మహిళలు పవిత్రంగా భావించే తీజ్ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథితులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, బ్లాక్



కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ పాడిపంటలతో సుఖసంతోషలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,పెద్దలు ,మహిళలు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం

**-పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ ఎంపీ రవిచంద్ర**
**-ఈ అంశంపై బీఆర్ఎస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది**
**-ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు మద్దతుగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో అసెంబ్లీలో తీర్మానం చేశాం**
**-బీఆర్ఎస్ అధినేత కేసీఆర్,వర్గీకరణకు మద్దతుగా గతంలో ప్రధాని మోడీకి స్వయంగా లేఖ ఇచ్చారు**



**తరంగాలు/హైదారాబాద్:**
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఈ తీర్పుతో మాదిగలు చేసిన పోరాటం ఫలించిందన్నారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు బీఆర్ఎస్ చిత్తశుద్ధితో కృషి చేసిందని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఈ అంశంపై మిగతా రాజకీయ పార్టీలు ఓట్ల కోసం నాటకాలు ఆడాయని,రాజకీయం చేశాయని, ఎస్సీలను మోసం చేశాయని వ్యాఖ్యానించారు. మా పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మాత్రమే ఈ అంశాన్ని రాజకీయంగా కాకుండా సామాజిక న్యాయంలో భాగంగా చూసి సంపూర్ణ మద్దతునిచ్చారని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు.రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలి నాళ్లలోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.నేను రాజ్యసభ సభ్యులుగా ఎంపికైన తొలినాళ్లలో నాతో స్వయంగా కలిసిన మంద కృష్ణ మాదిగ వర్గీకరణ బిల్లు పై రాజ్యసభలో మాట్లాడవాల్సిందిగా కోరడం జరిగింది.కేసీఆర్ సీఎం హెూదాలో స్వయంగా ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీని కలిసి రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా లేఖ ఇచ్చారని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు సంబంధించిన అంశంలో అధికారం రాష్ట్రాలకు అప్పజెప్పడం సముచితంగా ఉంటుందని కేసీఆర్ గతంలో కోరడాన్ని ఎంపీ వద్దిరాజు ప్రస్తావిస్తూ.. అత్యున్నత న్యాయస్థానం కూడా ఇదే పేర్కొనడం హర్షణీయమన్నారు.అందుకు అనుగుణంగా రాష్ట్రాలకు అధికారం కల్పించటం శుభపరిణామన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించాలని. ఇప్పుడు నిర్వహించే ఉద్యోగ అవకాశాలలో ఈ రిజర్వేషన్ అమలు చేయాల్సిందిగా ఎంపీ రవిచంద్ర కోరారు.

# ముప్పై ఏండ్ల పోరాటం ఫలితమే ఈ సుప్రీం తీర్పు

**-ముప్పై ఏండ్ల సుధీర్ఘ పోరాటం ద్వారా యస్సీ వర్గీకరణ ఫలితం రాబట్టిన మంద కృష్ణ మాదిగ అలుపెరుగని ఉద్యమ శ్రామికుడు**
**-వర్గీకరణ తీర్పు సుప్రీం కోర్టు ఇచ్చిన సందర్భంగా ఎమ్మార్పియస్ నాయకులకు బలహీన వర్గాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణి చేసిన బీసి బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ**




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం)మండల కేంద్రంలో బీసి బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ ఆధ్వర్యంలో యస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు వచ్చిన సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మరియు సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ, మందుల లింగ స్వామి మాదిగ,గట్టు శేఖర్ మాదిగ, గట్టు శ్రీరాములు మాదిగ, తదితర నాయకులకు మిఠాయిలు పంచడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పియస్ వ్యవస్థపాక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అలుపెరుగనిపోరాటం ద్వారా ముప్పై ఏండ్లు ఉద్యమాన్ని నడిపి తుది ఫలితం సాధించాడని మంద కృష్ణ మాదిగ పోరాటంలో సందర్భాన్ని బట్టి ఉద్యమంలో స్థానిక నాయకులతో కలసి భాగస్వామ్యం కావడం ఆనందం కలిగిస్తుంది అని అన్నారు.భవిష్యత్ లో కూడా మంద కృష్ణ మాదిగ పోరాటానికి ప్రజా స్వామిక వాదులుగా మద్దతుగా నిలుస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రవర్ణ పేదల సంఘం నాయకులు కౌకుంట్ల మధు సుధన్ రెడ్డి,తుమ్మల సత్య నారాయణ రెడ్డి,బీసీ బలహీన వర్గాల సంక్షేమ సంఘం నాయకులు బొంత మల్లయ్య వడ్డెర, పైళ్ల మల్లయ్య రజక తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథఫాలెంలో స్వామి నారాయణ ట్రస్టు గురుకుల విద్యాలయం

**-మంత్రి తుమ్మల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం జిల్లా రఘునాథఫాలెం మండలంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో స్వామి నారాయణ ట్రస్టు ఆధ్వర్యంలో గురుకుల విద్యాలయం కొలువుదీరనుండటంతో విద్యార్థులకు విలువలతో కూడినవిద్య అందుబాటులోకి రానుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రఘునాథపాలెం మండలంలో 13.07 ఎకరాల విస్తీర్ణంలో కేజీ నుంచి 12 వ తరగతి వరకు గురుకుల విద్యాలయం నెలకొల్పడానికి మార్కెట్ ధరకు భూమిని కేటాయించినందుకు గానూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల గురువారం కృతజ్ఞతలు తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో అంతర్జాతీయ విద్యాసంస్థల కన్నా తక్కువ ఫీజులతోనే సీబీఎస్ ఈ సిలబస్ తో విద్యాలయం కొలువుదీర బోతోందన్నారు. స్వామి నారాయణ గురుకుల ట్రస్ట్ భారతీయ సంస్కృతి ప్రతిభింబించే విధంగా ఉంటుందన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలతోపాటు పక్కనే ఉన్న జిల్లాల్లోని 500 మంది విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందుతుందని అభిప్రాయపడ్డారు. స్వామినారాయణ్ గురుకుల ట్రస్ట్ గత 77 సంవత్సరాల పైగా సామజిక సేవలో నిమగ్నమై ఉందన్నారు.దేశ వ్యాప్తంగా 58 గురుకుల విద్యాసంస్థలను స్థాపించడంతోపాటు అమెరికా, బ్రిటన్,కెనడా, ఆస్ట్రేలియా దేశాలలో గురుకులాలను ఏర్పాటు చేసి అత్యున్నత ప్రమాణాలతో ఇంటర్నేషనల్ విద్యా సంస్థల కన్నా తక్కువ ఫీజులతోనే చక్కని వసతి, భోజన సదుపాయాలు ఏర్పాటు చేసిందన్నారు. డేస్కాలర్ విద్యార్థులకు రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నారని మంత్రి కొనియాడారు. జాతీయ స్థాయి విద్యా రంగంలో పలు అవార్డులను అందుకున్న ఈ గురుకుల సంస్థ ఖమ్మం జిల్లాకు రానుండటం భావి విద్యార్థులకు వరమన్నారు. గురుకుల విద్యాలయం ఏర్పాటుతో స్థానికంగా ఉద్యోగ అవకాశాలు దక్కుతాయన్నారు.

## దిడ్డి నరేందర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన విలేకరులు





**తరంగాలు/ వరంగల్ ప్రతినిధి :**
రిటైర్డ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ( అబ్కారి ) అండర్ రైల్వే గేట్ జేఏసీ కన్వీనర్ దిడ్డి నరేందర్ జన్మదినం సందర్భంగా వరంగల్ విలేకరులు మహమ్మద్ మసూద్ పాషా, మరియు గోగికార్ యశ్వంత్ కుమార్, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దిడ్డి నరేందర్ కుమారులు మాజీ కార్పొరేటర్ దిడ్డి నాగరాజు , దిడ్డి మణికంఠ , మరియు వారి సిబ్బంది మహమూద్ , ఆడుపా అవినాష్ విలేకరులు వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మసూద్ పాషా , మరియు యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం లో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం.

**-జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి.**





**తరంగాలు /భద్రద్రి ప్రతినిధి /**
ఈనెల 5 నుండి 9 వరకు అన్ని గ్రామాల్లో స్వచ్ఛదనం- పచ్చదనం అని పేరుతో గ్రామాల్లో పారిశుధ్యం మరియు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.గురువారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్వచ్ఛ ధనం - పచ్చదనం కార్యక్రమం అమలుపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో చేపట్టాల్సిన చర్యలు రోజువారీ కార్యక్రమాలు తదితర అంశాలు కలెక్టర్లకు వివరించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులతో స్వచ్ఛ ధనం - పచ్చదనం కార్యక్రమ అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

## గ్రామాల అభివృద్ధి మన అందరి బాధ్యత

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఆగస్టు 5 నుండి 9 వరకు 5 రోజులు పాటు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామాల అభివృద్ధి పరచడం కోసమే అని గ్రామాల అభివృద్ధి మన అందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో పారిశుధ్యం తాగునీరు, ఇంకుడు గుంతలు, మొక్కలు నాటడం, రోడ్లపై గుంటలు పూడ్చటం తదితర కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. దీనిలో భాగంగా గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, పార్కులు, వైకుంఠధామాలు మరియు క్రీడా ప్రాంగణాలలో పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రపరచాలని తెలిపారు. అన్ని గ్రామాల్లో ప్రజలకు సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్వచ్ఛ ధనం - పచ్చదనం విజయవంతం కావడానికి ప్రజల్లో అవగాహన కోసం ర్యాలీలు, పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు, ఆరోగ్యమే మహాభాగ్యం, నీరు మీరు వంటి ఆకర్షణీయమైన స్లొగన్స్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యాలయం పరిశుభ్రత అందరి బాధ్యత అని అందరూ శ్రమదానం చేయాలని తెలిపారు. శిధిలావస్థలో ఉన్న పాఠశాలలను గుర్తించాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో కుక్కల నియంత్రణకు సరైన ప్రణాళిక రూపొందించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఔషధ మొక్కలైనా నల్ల ఉసిరి, రణపాల, తిప్పతీగ,తులసితదితర మొక్కలనుతప్పకుండా నాటాలని ఆదేశించారు. ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయు విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు.ప్రతి మండలంలోని ప్రధాన రహదారుల లో ఏర్పడిన గుంటలను గుర్తించి వాటిని పూడ్చాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్ కృష్ణ గౌడ్, డి ఆర్ డి ఓ విద్యా చందన, ఇరిగేషన్ ఈ ఈ అర్జున్, డి ఎం అండ్ హెచ్ ఓ భాస్కర్ నాయక్, పశువు సంవర్దిక శాఖ అధికారి పురిందేశ్వరరావు, పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, బీసీ వెల్ఫేర్ ఇందిరా, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**